జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WARANGAL EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

వరంగల్ | శనివారం 6 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 125 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35559

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత



- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలి.
- ఫోర్-ఇన్-వన్ పర్యాటక ప్రాంతాలు కలిగిన అరుదైన ప్రాంతం ములుగు జిల్లా.
- భక్తిభావం ఉట్టిపడేలా మేడారాన్ని పచ్చగా తీర్చిదిద్దాలి.
- రాష్ట్రంలోనే అత్యధిక అడవులు కలిగిన జిల్లా, నియోజకవర్గాలలో ములుగు ప్రథమ స్థానం.
- నియోజకవర్గంలో 77 శాతం, జిల్లాలో 64 శాతం అడవులు : మంత్రి సీతక్క

## ధాన్యం కొనుగోళ్లను, రవాణాను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





## ఏకపక్ష నిర్ణయాలు..

## సీతక్క ఇలాకాలో అక్రమాలు?



టీచర్ మాకొద్దు" అంటూ తల్లుల కమిటీ తీర్మానం

అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.

### అక్రమ సంబంధం నేపథ్యంగా

## ల్యాబ్ టెక్నీషియన్ హత్య

**ప్రమాదంగా చిత్రీకరించిన నిందితుడు అరెస్ట్**




**పరకాల, జూన్ 05, (ప్రజాజ్యోతి):**

పరకాల పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన ఎండి షరీఫుద్దీన్ మృతిచెందిన కేసును పోలీసులు ఛేదించారు. ఇది రోడ్డు ప్రమాదం కాదని, అక్రమ సంబంధం కారణంగా జరిగిన హత్య అని పోలీసులు వెల్లడించారు. పరకాల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ, ఈ నెల 3వ తేదీన ఎండి రజాక్ తన తమ్ముడు ఎండి షరీఫుద్దీన్ అనుమానాస్పద మృతిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. పరకాల ఎస్‌హెచ్‌వో సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన ఎండి షరీఫుద్దీన్ (38) హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. అతనికి 13 సంవత్సరాల క్రితం రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన అజీరా బేగంతో వివాహం కాగా, వారికి మూడు నెలల పాప ఉంది. అజీరా బేగం చిట్యాల మండలం కైలాసపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తోంది. - మిగతా2లో

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే కఠిన చర్యలు తప్పవు

**సంగెం ఎస్ఐ వంశీకృష్ణ**

**నల్లబెల్లి గ్రామంలో గుట్కాలు అమ్ముతున్న మహిళ పై కేసు నమోదు**

**పాఠశాలల వద్ద గుట్కాలు అమ్మితే షాపులు సీజ్**

**రూ.1,310 విలువైన గుట్కాలు స్వాధీనం**

**సంగెం,జూన్05(ప్రజాజ్యోతి):** పాఠశాలలు,విద్యాసంస్థల సమీపంలో నిషేధిత పొగాకు,గుట్కా ఉత్పత్తులను విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్‌స్పెక్టర్ వంశీకృష్ణ హెచ్చరించారు.శుక్రవారం రోజున ఉదయం మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామంలోని ఒక పాఠశాల సమీపంలో గుట్కాలు, సిగరెట్లు విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఎస్ఐ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..నల్లబెల్లి గ్రామంలోని పాఠశాలకు అతి సమీపంలో నిషేధిత ఉత్పత్తులు అమ్ముతున్నట్లు పోలీసులకు రహస్య సమాచారం అందింది.ఈ మేరకు ఎస్ఐ వంశీకృష్ణ నేతృత్వంలో కానిస్టేబుళ్లు వీరన్న,కమురుద్దీన్‌లతో కూడిన పోలీస్ బృందం గుగులోతు పద్మకు చెందిన కిరాణా షాపుపై రైడ్ చేసింది.ఈ తనిఖీల్లో రూ.1,310 విలువైన నిషేధిత గుట్కా ప్యాకెట్లు,సిగరెట్ ఉత్పత్తులు లభ్యమయ్యాయి.దీంతో పోలీసులు వాటిని తక్షణమే స్వాధీనం చేసుకుని,నిందితురాలు పద్మను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఆమెపై చట్టప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.పాఠశాలలు,కళాశాలలు,బాలల వసతి గృహాల పరిసరాల్లో సిగరెట్లు, గుట్కాలు, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించడం చట్టవిరుద్ధమన్నారు.విద్యార్థులు,యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి వ్యసనపదార్థాలను విక్రయిస్తే ఎంతటి వారైనా



ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ విక్రయాలకు పాల్పడితే సదరు దుకాణాలను పూర్తిగా సీజ్ చేయిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు

# “బిసిఐ ప్రాజెక్ట్ ప్రజ్వల్ ఎఫ్పిసిఎల్” ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత**

**మొక్కలు నాటి,ప్రతిజ్ఞ చేసిన నల్లబెల్లి గ్రామ సర్పంచ్ మెరుగు హేమలత-వీరేశం**

**సంగెం,జూన్05(ప్రజాజ్యోతి):** మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.బిసిఐ ప్రాజెక్ట్ 'ప్రజ్వల్ ఎఫ్ పి సి ఎల్' నల్లబెల్లి గ్రామపంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరుగు హేమలత వీరేశం పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించి,అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పి యు ఇంచార్జ్ నాగరాజు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం జూన్ 5న పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని,మన చుట్టూ ఉన్న



గాలి,నీరు, నేల, చెట్లు, జంతువుల వంటి పంచభూతాల కలయికే పర్యావరణమని అన్నారు.ఇవి లేకపోతే మానవాళి మనుగడ సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.గీసుకొండ పియు మేనేజర్ ఆయేషా మాట్లాడుతూ..ప్రస్తుత రోజుల్లో గాలి, నీటి కాలుష్యం, అడవుల నరికివేత, ప్లాస్టిక్ వ్యర్థాలు మన భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.మనం ప్రకృతిని నాశనం చేస్తే, ప్రకృతి మనల్ని క్షమించదన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక చెట్టు నాటాలని, నీటిని వృథా చేయకుండా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. నల్లబెల్లి గ్రామ సర్పంచ్ మెరుగు హేమలత వీరేశం



మాట్లాడుతూ..ప్రకృతి మనకు ఎంతో ఇస్తోందని, దానికి మనం తిరిగి మేలు చేయాలని కోరారు. చిన్న చిన్న చర్యలతోనే పెద్ద మార్పు తీసుకురావచ్చునని, గ్రామంలోని ప్రతి కుటుంబం ఏటా మొక్కలు నాటాలని అన్నారు. భూగర్భ జలాలు పెంచడానికి ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ (పంటకుంటలు) ఏర్పాటు చేసుకోవాలని, ప్లాస్టిక్ ని పూర్తిగా నివారించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్, ప్రజ్వల సంస్థ కార్యకర్తలు శవణ్,అనిల్ ,రమాదేవి ,స్వరూప,సంగీత,భవాని, రాజేందర్, విజయ్,అనిల్,వేణు,గ్రామ ప్రజలు,రైతులు,కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతక్క ఇలాకాలో

# అంగన్వాడీ పదోన్నతులు, బదిలీల్లో అక్రమాలు?

**టీచర్ మాకొద్దు” అంటూ తల్లుల కమిటీ తీర్మానం**

**అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.**

**ఏటూరునాగారం, జూన్ 05 (ప్రజా జ్యోతి)** ఏటూరునాగారం ఐసీడీఎస్ పరిధిలో అంగన్వాడీ పదోన్నతులు, బదిలీల వ్యవహారం రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, బదిలీలు చేపట్టారని ఆరోపిస్తూ పలువురు గ్రామస్తులు, తల్లుల కమిటీ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “టీచర్ మాకొద్దు” అంటూ తల్లుల కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి సీడీపీఓ కార్యాలయానికి అందజేసినా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, అంగన్వాడీ నియామకాలు, పదోన్నతులు, బదిలీలలో స్థానికత, రిజర్వేషన్, ఏజెన్సీ ప్రాంత నిబంధనలు పూర్తిగా విస్మరించబడ్డాయని ఆరోపిస్తున్నారు. వేరే ప్రాంతానికి చెందిన వివాహిత మహిళకు స్థానిక అర్హుల హక్కులను పక్కనపెట్టి అవకాశం కల్పించడమే కాకుండా, అనంతరం పదోన్నతి ఇచ్చి తమ గ్రామానికి బదిలీ చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొంటున్నారు. అంబేద్కర్ నగర్ 7వ వార్డు అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన వ్యవహారంలో ఖాళీగా ఉన్న పోస్టును నిబంధనల ప్రకారం భర్తీ చేయకుండా, తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్థానిక మహిళలకు అన్యాయం జరిగిందని, అధికారుల నిర్ణయాలు ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, ఏజెన్సీ ప్రాంతాలకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలను సైతం ఉల్లంఘించి బదిలీలు నిర్వహించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పక్కాపూర్ నాన్-ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఏజెన్సీ ప్రాంతంలో పోస్టింగ్ ఇవ్వడంపై స్థానిక గిరిజన సంఘాలు, గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా, మండల కేంద్రంలోని కొన్ని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో కూడా అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెలువడుతున్నాయి. గ్యాస్ బిల్లుల చెల్లింపులు, పదవీ విరమణ పొందిన సిబ్బంది ఖాతాలకు నిధుల బదిలీ వంటి అంశాలపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత ఆందోళనకర విషయం



ఏమిటంటే, గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడమేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తల్లుల కమిటీ తీర్మానాలు, గ్రామ సభ అభ్యంతరాలు, స్థానిక ప్రజల నిరసనలను సైతం అధికారులు బేఖాతరు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. “నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజల ఆవేదనను పట్టించుకోవడం లేదని” గ్రామస్తులు మండిపడుతున్నారు. అంగన్వాడీ వ్యవస్థ పిల్లలు, గర్భిణీలు, బాలింతల సంక్షేమానికి అంకితమైనదని, అలాంటి వ్యవస్థలో రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలకు తావివ్వడం దురదృష్టకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. పదోన్నతులు, బదిలీల పేరుతో నిబంధనలను తుంగలో తొక్కిన వారెవరు? ప్రజల అభ్యంతరాలను పట్టించుకోని అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణలో “సంగెం వాకర్స్” సరికొత్త రికార్డు

పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

**సంగెం,జూన్05(ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగెం మండల కేంద్రంలో శుక్రవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.సంగెం మండల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు కలిసి పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ?ఈ సందర్భంగా సంగెం వాకర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో వాతావరణ విపత్తులు తలెత్తకుండా ఉండడానికి చెట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో సంగెం మండల వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండేటి కుమారస్వామి,కోశాధికారి పులి వీరస్వామి,అసోసియేషన్ సభ్యులు గురుమూర్తి,ఇప్పకాయల విజయ్,బుచ్చిరెడ్డి,కుమార్,సత్యదేవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## మాజీ కార్పొరేటర్ ను పరామర్శించిన నాగుర్ల



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 05, (ప్రజా జ్యోతి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్ సతీమణి షాలిని ఆకస్మిక మృతిపై తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం సోదా కిరణ్ నివాసానికి వెళ్లిన ఆయన, షాలిని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సోదా కిరణ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి కూడా పాల్గొని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. షాలిని మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారుద

## కాన్వాయిగూడెంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

మొక్కలు నాటిన సర్పంచ్ కాసాని హరీష్ యాదవ్

అభివృద్ధి పనులపై గ్రామ సభలో కీలక చర్చ

**పెద్దవంగర , జూన్ 5 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని కాన్వాయిగూడెం గ్రామ పంచాయతీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తీర్చిదిద్దాలనే సంకల్పంతో సర్పంచ్ కాసాని హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్



హరీష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రస్తుత వేసవి కాల తీవ్రత దృష్ట్యా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. “మొక్కలు నాటుదాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం.. మన ఊరి భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం గ్రామ సభను విజయవంతంగా నిర్వహించారు. ఈ సభలో గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై, ప్రజల అవసరాలు, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చిన వినతులు, తీసుకున్న నిర్ణయాల ప్రకారం కాన్వాయిగూడెంను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు తమ పాలకవర్గం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, కారోబార్, వార్డు సభ్యుల పాలకవర్గం, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ విలువైన సలహాలను అందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సర్పంచ్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు

## పెద్ద వంగరను గంజాయి రహిత మండలంగా మారుస్తాం: ఎస్ఐ చల్లా ప్రమోద్ కుమార్





**పెద్దవంగర, జూన్ 05 ప్రజాజ్యోతి :**మండలాన్ని గంజాయి రహిత ప్రాంతంగా మార్చడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పెద్ద వంగర సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) చిలువేరు ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పి. (ఐపీఎస్ ) ఆదేశాల మేరకు గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక యూరిన్ టెస్టింగ్ కిట్లను పెద్ద వంగర పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.మండలంలోని ఏ గ్రామంలోనైనా ఎవరైనా గంజాయి తాగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం అందిన వెంటనే సదరు వ్యక్తులకు ఈ కిట్ల ద్వారా మూత్ర పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. పరీక్షల్లో గంజాయి సేవించినట్లు తేలితే.. సేవించిన వారితో పాటు, వారికి గంజాయి సరఫరా చేసిన ముఠాలపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత భవిష్యత్తును పాడుచేస్తున్న గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని వర్గాల ప్రజలు, యువకులు పోలీసులకు సహకరించి సమాచారం అందించాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. సమాచారం కోసం సంప్రదించాల్సిన నెంబర్లు: గంజాయి అలవాటు ఉన్నవారి గురించి గానీ, విక్రయించే వారి గురించి గానీ సమాచారం తెలిస్తే క్రింది నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి.

పెద్ద వంగర ఎస్ఐ: 8712656978

పోలీస్ స్టేషన్ నెంబర్:8712656979

## మే ఫ్లవర్ జూన్ లో వికసించింది

**తొర్రూరు, జూన్ 5 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీరామ్ నగర్ లో నివాసముంటున్న తిరునగరి చూడామణి , లక్ష్మీనరసయ్య ఇంట్లో అరుదైన మే పుష్పం జూన్ నెలలో శుక్రవారం వికసించింది.ఈ పుష్పం చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంది.ఈ పుష్పాన్ని శాస్త్రీయ పరిభాషలో స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్ అని,బ్లడ్ లిల్లీ లేదా ఫుట్ బాల్ లిల్లీ అని పిలుస్తారు.ఈ పుష్పం ఏడాదికోసారి మాత్రమే ఏప్రిల్ లేదా మే నెలలో పూస్తుంది.ఇంత అద్భుతంగా కనిపించే ఈ పుష్పం కేవలం ఐదు లేదా ఆరు రోజులు మాత్రమే తాజాగా ఉండి ఆపైన వాడిపోతుంది. జూన్ 5 పర్యావరణ దినోత్సవం రోజున ఈ పుష్పం వికసించటం పర్యావరణ ప్రేమికులను అమితంగా ఆకర్షించింది.



# బ్లాక్ మార్కెట్లో కల్తీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## కల్తీ విత్తనాలు అరికట్టాలని ఆర్డీవోకు వినతిపత్రం

**నర్సంపేట జూన్ 05 (ప్రజా జ్యోతి)** నర్సంపేట తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గము ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీఓ కి కల్తీ విత్తనాలను అరికట్టాలని,బ్లాక్ మార్కెట్లో విత్తనాల అమ్ముతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించడం జరిగినది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నది రైతులు తమ పంట భూములను సదును చేసి విత్తనాలను విత్తుటకు సిద్ధంగా ఉన్నారు.కానీ ఈ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే ప్రతి సంవత్సరం విత్తన వ్యాపారులు కల్తీ చేసి రైతులను



నిలువునా ముంచుతున్నారు. దానికి తోడు ఏ విత్తనములు అయితే మంచి దిగుబడిని ఇస్తుందో ఆ విత్తనాల ప్యాకెట్లను బ్లాక్ మార్కెట్కు తరలించి,కృత్రిమ కొరతను సృష్టించి,బ్లాక్లో విత్తనాలను అమ్ముతూ రైతులను నిలువు దోపిడీ,చేయడంజరుగుతున్నది.ప్రధానంగా వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణం నర్సంపేట కేంద్రంగా చేసుకొని ఈ దళారీ వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. దీనికి వ్యవసాయ అధికారులు కూడా సరైన పర్యవేక్షణ కొనసాగించడం లేదు.కావున తమరు వెంటనే స్పందించి కల్తీ విత్తనాలు అరికట్టాలని,బ్లాక్లో అమ్మే విత్తన వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడంలో వెనుకడుగు వేస్తూ విత్తన కంపెనీలకు రేట్లు పెంచుకోవడానికి పర్మిషన్లు ఇస్తుందన్నారు.వెంటనే విత్తన (మొక్కజొన్న ,ప్రతి, మిర్చి )రేట్లు తగ్గించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్,బర్ల గౌరయ్య,శివరాత్రి కుమార్,బోనగిరి సారయ్య,పిండి బాలకోమూరు,అజ్మీరా పులియా, అజ్మీరా శివరామ్,గౌర్రె మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# లడాఖ్‌లో తెలంగాణ యువకుడి సాహసం..

## 6 వేల మీటర్ల ఎత్తైన రెండు శిఖరాలను అధిరోహించిన యశ్వంత్ నాయక్

**మరిపెడ,జూన్5(ప్రజాజ్యోతి)** తెలంగాణకు చెందిన యువ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ లడాఖ్‌లోని అత్యంత క్లిష్టమైన కోర్జోక్ పర్వత శ్రేణిలో విజయవంతంగా రెండు శిఖరాలను అధిరోహించి మరోసారి తన సత్తా చాటాడు."హర్ శిఖర్ పర్ తిరంగా"జాతీయ మిషన్‌లో భాగంగా చేపట్టిన ఈ సాహసయాత్రలో 6,000 మీటర్లకు పైగా ఎత్తులో ఉన్న రెండు శిఖరాలను చేరుకొని జాతీయ పతాకాన్ని రెపరెపలాడించాడు.
ఈ యాత్రలో భాగంగా మౌంట్ కియాగర్ రీ (6,100 మీటర్లు),మౌంట్ నోమాడ్స్ (6,125 మీటర్లు),అలాగే పేరు లేని వర్జిన్ పీక్ (6,037 మీటర్లు)ను అధిరోహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.అయితే యాత్ర ప్రారంభం నుంచే తీవ్ర వాతావరణ పరిస్థితులు,తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, తీవ్రమైన చలి అతడికి సవాలుగా మారాయి.కోర్జోక్ ప్రాంతానికి చేరుకున్న వెంటనే యశ్వంత్ శరీరంలో ఆక్సిజన్ స్థాయి 66 శాతానికి పడిపోవడంతో తీవ్రమైన తలనొప్పి, బలహీనత,ఆకలి లేకపోవడం వంటి సమస్యలు ఎదురయ్యాయి.దాదాపు రెండు రోజుల విశ్రాంతి అనంతరం తిరిగి యాత్రను కొనసాగించాడు.మైనస్ 15 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు,బలమైన చలి గాలులు,సాంకేతికంగా క్లిష్టమైన



మార్గాల్లో ప్రయాణిస్తూ యశ్వంత్ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించాడు.భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ మౌంట్ కియాగర్ రీ అధిరోహణను మధ్యలోనే విరమించుకున్నప్పటికీ,మౌంట్ నోమాడ్స్ (6,125 మీటర్లు),అలాగే పేరు లేని 6,037 మీటర్ల ఎత్తైన శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించాడు.ప్రత్యేకంగా పేరు లేని 6,037 మీటర్ల శిఖరాన్ని అధిరోహించడం ఈ యాత్రలో అత్యంత విశిష్ట ఘట్టంగా నిలిచింది.ఇప్పటివరకు ఆ శిఖరానికి అధికారిక పేరు లేకపోవడం,గతంలో ఎవరైనా అధిరోహించిన ఆధారాలు నమోదు కాకపోవడంతో ఈ విజయానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది.శిఖరాగ్రాలకు చేరుకున్న అనంతరం భారత జాతీయ పతాకంతో పాటు అస్సాం రైఫిల్స్ జెండాను కూడా యశ్వంత్ ఆవిష్కరించాడు.దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.
అలాగే ఆ పేరు లేని శిఖరానికి భారత వైమానిక దళ అధికారి



ఫ్లయింగ్ ఆఫీసర్ వినోద్ కుమార్ చామా గౌరవార్థం"మౌంట్ వినోద్ కుమార్ చామా"గా పేరు పెట్టాలని ప్రతిపాదించాడు.దేశ సేవలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు.
ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ..తన పర్వతారోహణ జీవితంలో ఇదొక అత్యంత క్లిష్టమైన యాత్రగా నిలిచిందని, ప్రతి అడుగులోనూ మానసిక దృఢత్వం, సహనం, పట్టుదల అవసరమైందని పేర్కొన్నాడు. తన విజయానికి సహకరించిన స్పాన్సర్లు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటికే ఆఫ్రికాలోని కిలిమంజారో,యూరప్‌లోని ఎల్బ్రస్,ఆస్ట్రేలియాలోని కోసియుజ్కో, కాంగ్ యాత్సే-2,ఎవరెస్ట్ బేస్ క్యాంప్, గోరిచెన్ శిఖరాలను అధిరోహించిన భూక్య యశ్వంత్,ప్రపంచంలోని అత్యున్నత శిఖరాలపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేయడమే తన లక్ష్యమని పేర్కొన్నాడు.

# అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత.

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలి.
ఫోర్-ఇన్-వన్ పర్యాటక ప్రాంతాలు కలిగిన అరుదైన ప్రాంతం ములుగు జిల్లా.
భక్తిభావం ఉట్టిపడేలా మేడారాన్ని పచ్చగా తీర్చిదిద్దాలి.
రాష్ట్రంలోనే అత్యధిక అడవులు కలిగిన జిల్లా, నియోజకవర్గాలలో ములుగు ప్రథమ స్థానం.
నియోజకవర్గంలో 77 శాతం, జిల్లాలో 64 శాతం అడవులు.
మంత్రి సీతక్క

**ములుగు జూన్ 5 ( ప్రజా జ్యోతి ):**అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణలో
ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, సరస్సు, అటవీ, ఆధ్యాత్మిక, పర్వత పర్యాటక ప్రాంతాలు ఒకేచోట ఉన్న అరుదైన జిల్లాగా ములుగు ప్రత్యేక గుర్తింపు పొందిందని, రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లా, నియోజకవర్గంగా ములుగు అగ్రస్థానంలో ఉందని, నియోజకవర్గంలో 77 శాతం, జిల్లాలో 64 శాతం అడవులు ఉన్నాయని తెలిపారు. మేడారాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్ది, అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా ఇంచర్ల ఏకో పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీతక్క, ముఖ్య అటవీ సంరక్షణాధికారి కాళేశ్వరం జోన్ బి. ప్రభాకర్ ఐఎఫ్ఎస్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క, సీసీఎఫ్ ప్రభాకర్, జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. రాష్ట్ర గేయాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అటవీ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను సందర్శించి, అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించిన చిత్రాలను వీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, అడవుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. అటవీ సంరక్షణపై గ్రామస్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వన సంరక్షణ కమిటీల తరహాలో గ్రామ



సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, స్థానిక యువతతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి అడవుల రక్షణ బాధ్యతలను అప్పగిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇప్ప పువ్వుతో తయారయ్యే ఉత్పత్తులకు మంచి గుర్తింపు ఉందని, కంక వనాలు, ఇప్ప చెట్ల పెంపకంపై గిరిజనులకు శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా నిలిచిందని, ములుగు నియోజకవర్గంలో సుమారు 77 శాతం అటవీ విస్తీర్ణం ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సుమారు 64 శాతం అటవీ విస్తీర్ణంతో ములుగు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు మరింత శ్రద్ధతో సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, తగిన వర్షపాతం, ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందాలంటే అడవుల పెంపకం, పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు.ప్రజలకు ఉపయోగపడే, స్వచ్ఛమైన గాలిని అందించే చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చెరువుల గట్లు, ఖాళీ స్థలాలు, రహదారుల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని కోరారు. రహదారి విస్తరణల వల్ల భవిష్యత్తులో చెట్లు నష్టపోకుండా రోడ్లకు కొంత దూరంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.
మేడారం ప్రాంతాన్ని మరింత పచ్చదనంతో అభివృద్ధి చేయాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారుల ఇరువైపులా చెట్ల పెంపకం, డివైడర్ల అభివృద్ధి, కంక వనాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమ్మక్క--సారలమ్మల వనదేవతల భక్తి భావం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కంక వనాలు, ఇప్ప చెట్ల పెంపకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్ప పువ్వుతో తయారయ్యే ఆహార పదార్థాలకు మార్కెట్ అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో గిరిజనులకు శిక్షణలు అందించి, వాటిని జీవనోపాధి అవకాశాలుగా మలిచేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అడవుల సంరక్షణతో పాటు గిరిజనుల జీవనోపాధి, పర్యాటకాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీసీఎఫ్ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంపొందించే సందర్భంగా భావించాలని సూచించారు. నేను ఒక్కడిని చేస్తే ఏమవుతుంది అనే భావనను విడిచిపెట్టి,నా వంతు బాధ్యతను నేను నిర్వర్తిస్తాను అనే సంకల్పంతో ప్రతి వ్యక్తి ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ములుగు జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సరస్సు, అటవీ, ఆధ్యాత్మిక, పర్వత పర్యాటక వనరులు ఒకే జిల్లాలో సమృద్ధిగా ఉండటం ములుగు జిల్లాకు ప్రత్యేకత అని పేర్కొన్నారు. జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అటవీ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అటవీ సంపదను సంరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు మొక్కల పెంపకం, అడవుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి చర్యలు కీలకమని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఉన్న విలువైన అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజలు కూడా అటవీ సంరక్షణలో భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. అలాగే వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఇంచర్ల ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

**తొర్రూరు , జూన్ 5 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నూతన విద్యార్థుల చేరికకోసం తమ ప్రాంతంలోని రాజీవ్ నగర్,అంబేద్కర్ కాలనీ,రిక్షాకాలనీల్లో



ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రకటించిన అల్పాహార పథకం,స్టూడెంట్స్ స్పెషల్ కిట్ వితరణ,ప్రీ ప్రైమరీ పాఠశాల అనుమతితో పాటు గత విద్యా సంవత్సరం ఈ పాఠశాల నుండి 11 మంది గురుకుల పాఠశాలకు ఎంపికైన విషయాలను,ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో కృత్యాధిర బోధన తదితర పాఠశాల ప్రత్యేకతల్ని తెలియజేస్తూ, తమ పాఠశాలలో చేర్పించవలసిందిగా తల్లిదండ్రులను కోరుతూ,ఈ ప్రత్యేకతలను తెలియజేసే గోడ పత్రికతో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు స్వాతి మాట్లాడుతూ,ఇంటింటి ప్రచారం వల్ల మెరుగైన ఫలితాలు రానున్నాయని తమ ఆశాభావాన్ని తెలియపరిచారు.ఈ ప్రచారంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మొక్కలు నాటండి భవిష్యత్ తరాలను కాపాడండి



**నర్సంపేట జూన్ 5 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యం లో,రెవెన్యూ డివిజన్ ఆఫీసు లో ఆర్డిఓ ఉమారాణి మొక్కలునాటారు.అనంతరం వారు మాట్లాడుతూ, ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యం లో భవిష్యత్ తరాలను రక్షించడానికిప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలనువదిలేయకుండ వాటిని రక్షించాలనిపిలుపునిచ్చారు. వచ్చే తరాలకుమనమిచ్చే కానుక ఒక మొక్క అని అన్నారు. అలాగే ప్రతి పౌరుడి ఆరోగ్యరక్షణకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్,వాడొద్దన్నారు.గాలి,నీరు, భూమినికలుషితం,చేయొద్దన్నారుఈ కార్యక్రమం లో కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్,స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్,సంస్థ సభ్యులు వెంకటాచారి ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు

# విగ్రహ ప్రతిస్టాపనకు నాగుర్ల వెంకన్నకు ఆహ్వానం

**పరకాల, జూన్ 05, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని విలీన సీతారాంపురం గ్రామంలో శ్రీలక్ష్మి భూలక్ష్మి సహిత నాభిశిలా (బొడ్రాయి), పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మ



గ్రామదేవతలతో పాటు నాగేంద్ర, నవగ్రహ నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని విలీన సీతారాంపురం గ్రామ బొడ్రాయి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నాగుర్ల వెంకన్నను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# కమిషనర్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

**పరకాల, జూన్ 05, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పోతరాజు పవన్‌ను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి మాట్లాడుతూ పరకాలకు గ్రేడ్-1 అధికారి రావడం సంతోషకరమన్నారు.



మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డుల్లో పారిశుధ్యం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఇన్‌చార్జి పాలన కారణంగా పట్టణ అభివృద్ధి కొంత మేర వెనుకబడిందని, నూతన కమిషనర్ నాయకత్వంలో పరకాల మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్రమ సంబంధం నేపథ్యంగా ల్యాబ్ టెక్నీషియన్ హత్య..

-మొదటిపేజీ తరువాయి

వీరు పరకాల పట్టణంలో అద్దె ఇంటిలో నివాసముంటున్నారు.టీ స్టాల్ నిర్వాహకుడు జట్టబోయిన సందీప్ (31)కు షరీఫుద్దీన్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా షరీఫుద్దీన్ భార్య అజీరా బేగంతో సన్నిహిత సంబంధాలకు దారితీసి, అక్రమ సంబంధంగా మారినట్లు పోలీసులు గుర్తించారు. షరీఫుద్దీన్ ఇంటి నిర్మాణ పనులను కూడా సందీప్ చూసుకోవడం వల్ల వారి మధ్య మరింత దగ్గర సంబంధం ఏర్పడినట్లు వెల్లడైంది. తమ అక్రమ సంబంధం బయటపడుతుందనే భయంతో షరీఫుద్దీన్‌ను హత్య చేయాలని సందీప్ నిర్ణయించుకున్నాడని పోలీసులు తెలిపారు. ఈ నెల 2వ తేదీ రాత్రి వాట్సాప్ కాల్ ద్వారా షరీఫుద్దీన్‌ను వెల్లంపల్లి రోడ్డులోని ఓ రేకుల షెడ్ వద్దకు పిలిపించాడు. అక్కడ ఇద్దరూ బీర్లు సేవించిన అనంతరం, తన భార్యతో సంబంధాల విషయమై షరీఫుద్దీన్ ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహానికి గురైన సందీప్ అక్కడే ఉన్న కర్రతో షరీఫుద్దీన్ తలపై రెండుసార్లు బలంగా కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం హత్యను ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహాన్ని బైక్‌పై ఉంచి రోడ్డుపైకి తీసుకువచ్చి, బైక్‌తో పాటు పడవేసి రోడ్డు ప్రమాదంలా కనిపించేలా చేశాడని వెల్లడించారు. తర్వాత ఇంటికి వెళ్లిన సందీప్, రక్తపు మరకలతో ఉన్న తన అంగిని ఇంటి పక్కనే కాల్చివేయగా, షార్ట్‌ను ఇంట్లోని బట్టల మధ్య దాచిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించి, హత్య జరిగిన ప్రదేశాన్ని చూపించినట్లు ఏసీపీ తెలిపారు.వెల్లంపల్లి రోడ్డుకు సమీపంలో సుమారు 80 మీటర్ల దూరంలో ఉన్న షెడ్‌లోనే హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసును వేగంగా ఛేదించిన పరకాల సీఐ క్రాంతికుమార్, ఎస్ఐలు రమేష్, పవన్ తదితర పోలీసు సిబ్బందిని ఏసీపీ సతీష్ బాబు అభినందించారు. డీసీపీ తరఫున వారికి ప్రశంసలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలు

## మహిళల ఆర్థిక పురోగతికి కొత్త అవకాశాలు కల్పిస్తాం

## పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క







ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని, మహిళల ఆర్థిక పురోగతికి కొత్త అవకాశాలు సృష్టిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం పోచాపూర్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమంలో బిట్టుపల్లి, బంధాల,పోచాపూర్,నర్సాపూర్ పిఎల్.బొల్లెపల్లి గ్రామాల ప్రజల నుండి,

లింగాల గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఒడ్డుగూడెం, లింగాల,బోటి లింగాల, లవ్వాల,కొడిశాల గ్రామాల ప్రజల నుండి మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావుతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పోచాపూర్ - నర్సాపూర్ అల్లిగూడెం రహదారి అభివృద్ధితోపాటు పలు అంతర్గత రహదారుల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పడేలా చెక్‌డ్యామ్‌లు, రహదారులు,వంతెనల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అటవీ అనుమతుల కారణంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులకు అవసర మైన అన్ని అనుమతులు సాధించి పనులను వేగ వంతం చేసినట్లు తెలిపారు. రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వాగులు, చెరువుల అభివృద్ధికి సుమారు రూ.70 నుండి రూ.80 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి లింగాల ప్రాంతంలో నూతన సబ్‌స్టేషన్ మంజూరు చేసి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన ఈ ప్రాంతంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించే కేంద్రాల ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.ఆర్ఓఎఫ్ఆర్ భూముల విషయంలో అర్హులైన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకు రావాలని,అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.గిరిజన,గ్రామీణ ప్రాంతాల మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.మహిళా సంఘాల ద్వారా చేపలు, పచ్చళ్లు తదితర ఉత్పత్తుల విక్రయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం,శిక్షణ అందిస్తోందని తెలిపారు. అటవీప్రాంతాల్లో లభించే వనరులను ఆదాయ మార్గాలుగా మలచుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ములుగు నియోజకవర్గంలో ఇప్పటికే 5 వేలకుపైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, రెండవ విడతలో మరో 2 వేల ఇళ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో గృహ అవసరాలు అధికంగా ఉన్నందున ఐటిడిఏ పరిధి లో మరిన్ని ఇండ్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు,రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన రైతులకు సాగునీటి అవసరాల కోసం బోర్లకు అనుమతులు కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.గ్రామాల్లో

త్రాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు సర్పంచులకు తగిన అధికారాలు కల్పించామని అన్నారు.గతంలో రవాణా సౌకర్యాలులేని గ్రామాలకు ప్రస్తుతం మెరుగైన రహదారి సదుపాయాలు కల్పిస్తున్నామని, పోచాపూర్ అల్లిగూడెం - నర్సాపూర్ మార్గంలో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులు ఇందుకు నిదర్శనమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవ రావు మాట్లాడుతూ..ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దూర ప్రాంతాల ప్రజలు రావాల్సి వస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు గ్రామాలకు చేరువగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.రెండు లేదా మూడు గ్రామపంచాయతీ లను సమూహంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలు,వినతులను అధికారులకు తెలియజేసి దరఖాస్తులు సమర్పించాలని,వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పని చేస్తుందని స్పష్టం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నిబంధనల ప్రకారం మొత్తం నిధుల్లో 60 శాతం కూలీల వేతనాలకు, 40 శాతం నిర్మాణ సామాగ్రికి కేటాయించబడతాయని తెలిపారు.గ్రామాల్లో కూలీలు ఉపాధి హామీ పనుల్లో అధికంగా పాల్గొని లేబర్ కాంపోనెంట్ శాతాన్ని పెంచితేనే మెటీరియల్ కాంపోనెంట్ కింద అదనపు నిధులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఈ అదనపు నిధుల ద్వారా గ్రామాల్లో శాశ్వత మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగపడే సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాలు తదితర నిర్మాణాలను చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాల ఫలాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.గ్రామస్తులు తమకు ఉన్న సమస్యలు, ఫిర్యాదులను లిఖిత పూర్వకంగా అందజేస్తే ఐటిడిఏ పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అంతకు

ముందు తాడ్వాయి మండలం బందాలగ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత రహదారిని,రూ.20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని,బొల్లె పల్లి నుంచి పోచాపూర్ వరకు రూ.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బీటీ రహదారి నిర్మాణ 2 పనులను,పోచాపూర్ గ్రామం నుండి అల్లిగూడెం వయా నర్సాపూర్ వరకు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బీటీ రహదారి నిర్మాణ 3 పనులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు 20 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ సుదీర్ రామ్ నాథ్ కేకన్,డిఎఫ్ఓ వికాస్ మీనా,అదనపు కలెక్టర్లు సిహెచ్.మహేందర్ జీ, సంపత్ రావు,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహశీల్దార్లు,ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం నేపథ్యంగా ల్యాబ్ టెక్నీషియన్ హత్య..

## ప్రమాదంగా చిత్రీకరించిన నిందితుడు అరెస్ట్




**పరకాల, జూన్ 05, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన ఎండి షరీఫుద్దీన్ మృతిచెందిన కేసును పోలీసులు ఛేదించారు. ఇది రోడ్డు ప్రమాదం కాదని, అక్రమ సంబంధం కారణంగా జరిగిన హత్య అని పోలీసులు వెల్లడించారు. పరకాల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ, ఈ నెల 3వ తేదీన ఎండి రజాక్ తన తమ్ముడు ఎండి షరీఫుద్దీన్ అనుమానాస్పద మృతిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. పరకాల ఎస్‌హెచ్‌వో సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన ఎండి షరీఫుద్దీన్ (38) హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. అతనికి 13 సంవత్సరాల క్రితం రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన అజీరా బేగంతో వివాహం కాగా, వారికి మూడు నెలల పాప ఉంది. అజీరా బేగం చిట్యాల మండలం కైలాసపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తోంది. వీరు పరకాల పట్టణంలో అద్దె ఇంటిలో నివాసముంటున్నారు.టీ స్టాల్ నిర్వాహకుడు జట్టబోయిన సందీప్ (31)కు షరీఫుద్దీన్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా షరీఫుద్దీన్ భార్య అజీరా బేగంతో సన్నిహిత సంబంధాలకు దారితీసి, అక్రమ సంబంధంగా మారినట్లు పోలీసులు గుర్తించారు. షరీఫుద్దీన్ ఇంటి నిర్మాణ పనులను కూడా సందీప్ చూసుకోవడం వల్ల వారి మధ్య మరింత దగ్గర సంబంధం ఏర్పడినట్లు వెల్లడైంది.

తమ అక్రమ సంబంధం బయటపడుతుందనే భయంతో షరీఫుద్దీన్‌ను హత్య చేయాలని సందీప్ నిర్ణయించుకున్నాడని పోలీసులు తెలిపారు. ఈ నెల 2వ తేదీ రాత్రి వాట్సాప్ కాల్ ద్వారా షరీఫుద్దీన్‌ను వెల్లంపల్లి రోడ్డులోని ఓ రేకుల షెడ్ వద్దకు పిలిపించాడు. అక్కడ ఇద్దరూ బీర్లు సేవించిన అనంతరం, తన భార్యతో సంబంధాల విషయమై షరీఫుద్దీన్ ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహానికి గురైన సందీప్ అక్కడే ఉన్న కర్రతో షరీఫుద్దీన్ తలపై రెండుసార్లు బలంగా కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం హత్యను ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహాన్ని బైక్‌పై ఉంచి రోడ్డుపైకి తీసుకువచ్చి, బైక్‌తో పాటు పడవేసి రోడ్డు ప్రమాదంలా కనిపించేలా చేశాడని వెల్లడించారు. తర్వాత ఇంటికి వెళ్లిన సందీప్, రక్తపు మరకలతో ఉన్న తన అంగీని ఇంటి పక్కనే కాల్చివేయగా, షార్ట్‌ను ఇంట్లోని బట్టల మధ్య దాచిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించి, హత్య జరిగిన ప్రదేశాన్ని చూపించినట్లు ఏసీపీ తెలిపారు.వెల్లంపల్లి రోడ్డుకు సమీపంలో సుమారు 80 మీటర్ల దూరంలో ఉన్న షెడ్‌లోనే హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసును వేగంగా ఛేదించిన పరకాల సీఐ క్రాంతికుమార్, ఎస్ఐలు రమేష్, పవన్ తదితర పోలీసు సిబ్బందిని ఏసీపీ సతీష్ బాబు అభినందించారు. డీసీపీ తరఫున వారికి ప్రశంసలు తెలియజేశారు.

# కూనంనేనికి స్కావెంజర్ల మెమోరండం




**?చెన్నారావుపేట జూన్ 05( ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండలంతో పాటు పలు మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల (స్కావెంజర్స్)సమస్యలను పరిష్కరించి, కనీస వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ స్కావెంజర్స్ వరంగల్ జిల్లా సమితి ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుకు వారు ఒక మెమోరండం సమర్పించారు. తమ న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌కు అంతర్జాతీయ పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమ ఆహ్వానం.



**వర్ధన్నపేట, జూన్ 5,ప్రజా జ్యోతి.** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడ గ్రామంలో శనివారం (జూన్ 6) నిర్వహించనున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కి తెలంగాణ ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ఆహ్వానం అందించింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ రాజు చైర్మన్ నరుకుడు వెంకటయ్య గారికి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ రైతులకు, వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని సంబంధిత అధికారులు కోరారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ కు ముగ్గురు విద్యార్థుల ఎంపిక



**పెద్దవంగర జూన్ 5ప్రజా జ్యోతి** నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ కు మండలం నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తమ్మిశెట్టి దీక్షిత, మహమ్మద్ సబీహా బేగం, అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల నుండి వేముల సుమశ్రీ ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థుల నిరంతర కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల సమర్థవంతమైన మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించి ప్రభుత్వ పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మరిపెడలో ఉచిత టీబీ నిర్ధారణ శిబిరం

- 34 మంది నుంచి నమూనాల సేకరణ



**మరిపెడ,జూన్5(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత టీబీ (క్షయ)వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరానికి మండలంలోని పలు గ్రామాల నుంచి అనుమానితులను ఆశా కార్యకర్తలు తీసుకువచ్చారు.గ్రామాల్లో ముందస్తు సర్వే నిర్వహించి,టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి శిబిరంలో పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.శిబిరంలో మొత్తం 34 మంది నుంచి నమూనాలను సేకరించి, తదుపరి పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి పంపినట్లు డాక్టర్ రవి వెల్లడించారు.టీబీ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరఫున ఆరు నెలల పాటు పూర్తిగా ఉచితంగా మందులు అందజేయడంతో పాటు, పోషకాహారం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.ప్రజలు టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఆచార్యులు,ల్యాబ్ టెక్నీషియన్లు అనిత, అనూష,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం

పర్యావరణ పరిరక్షనే లక్ష్యంగా పని చేయాలి.

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్



**రాయపర్తి జూన్ 5 ప్రజా జ్యోతి** భారత ప్రధానినరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవశీ సందర్భంగా శుక్రవారం బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ సూచన మేరకు జూన్ 2 నుంచి 21 వరకు చేపట్టవలసిన పలు కార్యక్రమాలలో భాగంగా నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మ పేరు మీద ఒక్క మొక్క (ఏక్ పేడ్ మా కే నామ్) పేరుతో రాయపర్తి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వడ్లకొండ రవి మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల కార్యదర్శి మందపురి రాజశేఖర్ యువ మోర్చా మండల అధ్యక్షులు మశీచాల సుమన్ యాదవ్ నాయకులు శివ నేత్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల కేసుల వివరాలు అందించాలి



**హసన్‌పర్తి, జూన్ 5(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియకు అవసరమైన కేసుల వివరాలను అందించాలని కోరుతూ హసన్‌పర్తి సంయుక్త కార్యాచరణ సమితి ప్రతినిధులు శుక్రవారం హసన్‌పర్తి సీఐ మహేందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో, హసన్‌పర్తి ప్రాంతానికి చెందిన ఉద్యమకారులపై నమోదైన కేసులు, బైండోవర్ కేసుల వివరాలు, ఆత్మబలిదానాలు, ఆత్మహత్యలకు సంబంధించిన సమాచారం అవసరమని వారు పేర్కొన్నారు. ఈ మేరకు హసన్‌పర్తి పోలీసు పరిధిలోని అన్ని వివరాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యాచరణ సమితి హసన్‌పర్తి మండల అధ్యక్షుడు అనుమాండ్ల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామియే శరణం అయ్యప్ప" నామస్మరణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం



**భీమదేవరపల్లి జూన్ 5 ప్రజా జ్యోతి :** భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించిన శ్రీ విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తాయి. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రపారాయణాలు, భజనలు, హరినామ సంకీర్తనలతో భక్తిమయ వాతావరణం నెలకొంది. "స్వామియే శరణం అయ్యప్ప" నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగగా, విశ్వేశ్వర స్వామి, అయ్యప్ప స్వామివార్లకు నిర్వహించిన విశేష పూజల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మహాప్రసాదం స్వీకరించారు. ఆలయ కమిటీ, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకుల సహకారంతో వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా జరిగాయి.

# ?అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లిన కారు..ఇద్దరికి తీవ్ర గాయాలు

**?చెన్నారావుపేట జూన్ 05( ప్రజా జ్యోతి)** మండలం పరిధిలోని అమీనాబాద్ సమీపంలో శుక్రవారం ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొదల్లోకి దూసుకెళ్లింది.?ఈ ప్రమాదంలో మాదన్నపేట గ్రామానికి చెందిన కేశినేని సుదర్శన్ (47)తో పాటు ఆయన కుటుంబ సభ్యునికి తీవ్ర గాయాలయ్యాయి.?అన్నారం వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరగడంతో, గమనించిన స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే 108 పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి అనిత సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని స్పందించారు.?క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, తదుపరి వైద్యం నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.?సమయస్ఫూర్తితో వ్యవహరించి బాధితులను ఆదుకున్న 108 సిబ్బందిని స్థానికులు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులు అభినందించారు.



# ?వాస్తు గృహగణితామృతం పుస్తకావిష్కరణ



**?చెన్నారావుపేట జూన్ 05 (ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ప్రముఖ యువ పండితులు, ఆలయ అర్చకులు కసివోజ్జల శివకృష్ణాచార్యులు రచించిన వాస్తు గృహగణితామృతం గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వేద పండితులు కారెంపూడి కృష్ణమూర్తి, ఆకోజు రామాచార్యులు, శ్రీ రామోజు బ్రహ్మచారి, స్థానిక సర్పంచ్ మైదం రాకేష్, ఉప సర్పంచ్ మండల నరసింహారావు తదితరులు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని దైవ సన్నిధిలో ఉంచి పూజలు చేశారు.?ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రచయిత ఐదేళ్ల పాటు శ్రమించి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సరళమైన రీతిలో సాంప్రదాయ వాస్తు నియమాలు, గృహ నిర్మాణ గణితాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారని కొనియాడారు. ఇంత చిన్న వయసులోనే శాస్త్రంపై పట్టు సాధించి సమాజానికి ఉపయోగపడే ప్రామాణిక గ్రంథాన్ని రాయడం శివకృష్ణాచార్యుల అంకితభావానికి నిదర్శనమని ప్రశంసించారు. అనంతరం రచయితను వేద పండితులు, గ్రామ పెద్దలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన సర్పంచ్ సాంబయ్య యాదవ్

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 05** మండలంలోని పరశురాంపల్లి గ్రామానికి చెందిన పెంట రవీందర్ మహతి ల కుమార్తె సాక్షిప్రణతి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో శుక్రవారం పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ,చెన్నబోయిన రాజు యాదవ్,ఉడుత ప్రసాద్ యాదవ్ లు ఉన్నారు.



# నలుగురు విద్యార్థులకు నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్





**భీమదేవరపల్లి జూన్ 05 ప్రజా జ్యోతి** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్షలో ప్రతిభ కనబర్చి పాఠశాలకు మరోసారి మంచి పేరు తీసుకొచ్చారు. పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రెహమాన్ శుక్రవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో సి.హెచ్. సంకీర్తన, రోషన్ బేగం, ఎస్. సస్యశ్రీ, ఎం. రామ్ చరణ్ ఉన్నారు. ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ విజయాన్ని సాధించారని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి తోడ్పడే ఈ స్కాలర్‌షిప్ సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థులు పాఠశాల అనంతరం కూడా ప్రత్యేక తరగతులకు హాజరై, కఠిన శ్రమతో పరీక్షకు సిద్ధమయ్యారని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాల, మండలం, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# బసిరెడ్డిపల్లి సర్పంచ్ కి కొమ్మూరి ఆర్థిక సహాయం



**బచ్చన్నపేట జూన్ 05 ప్రజా జ్యోతి** బచ్చన్నపేట మండలం లోని బసిరెడ్డిపల్లి సర్పంచ్ సిద్దినర్సమ్మ మల్లయ్య ల ఏకైక కుమారుడు ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదడం లో మృతి చెందాగా విషయం తెలుసుకున్న జనగామ నియోజక వర్గ ఇంచార్జి మాజీ ఏం యల్ ఏ కొమ్మూరి ప్రతాపరెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ ద్వారా పంపించారు తద్వారా బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు ఈ కార్యక్రమలో బచ్చనపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ నల్లగొని బాలకిషన్, చిలుముల సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి దత్తరపు నరేష్,జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గార్లపాటి మహిపాల్ రెడ్డి, బసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బాలగోని కనకయ్య, వెంకయ్య,బొట్టు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కల సాకారం..

గృహప్రవేశంలో కాంగ్రెస్ నాయకుల సందడి"



**ఏటూరునాగారం, జూన్ 05 ప్రజాజ్యోతి** ఏటూరునాగారం మండలం శివాపూర్ గ్రామానికి చెందిన కప్పల స్వాతి – నవీన్ దంపతులు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా గృహ లబ్ధి పొంది నిర్మించుకున్న నూతన గృహంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సొంత ఇంటి కలను సాకారం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి సీతక్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు నూతన గృహంలోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జబ్బ సరోజ, ఉపసర్పంచ్ వంగపండ్ల సరిత, వార్డు సభ్యులు ధనసరి సుగుణ, రేగ సరిత, ధనసరి సంధ్య, దుబ్బాక రాకేష్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, పి ఏ సిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్, కల్తీ దీపిక, రేఖ సాగర్, కప్పల అశోక్, రేగ సాగర్, నల్లదతిగల రమేష్, పూణేం విశ్వనాథం, రామగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కార్మికులకు ఎర్రజెండా పార్టీలే అండ

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**నల్లబెల్లి, జూన్ 5(ప్రజాజ్యోతి ):** అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం పేద ప్రజల పక్షాన నిలిచి పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలో జరిగిన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రపంచంలో పేదలు, కార్మికులకు ఎర్రజెండా పార్టీలే దిక్కని. పెట్టుబడిదారీ పార్టీలు అధికారం పోతే అంతరించిపోతాయని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజల పన్నులతో ధనవంతులను పెంచిపోషిస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం విముక్తి పోరాటంలో సిపిఐ వీరోచిత పాత్ర పోషించిందని గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నల్లబెల్లి మండలంలో సిపిఐ తరపున సామాన్య వర్గాల ప్రజలు పోటీకి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పినందుకు గాను కూనంనేనిని స్థానిక ఉద్యమకారులు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ కార్మికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. బాషుమియా, జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



**చిట్యాల ( ప్రజా జ్యోతి) జూన్ 5,** మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఏఆర్ పల్లి సర్పంచ్ కొడారి అశోక్ కోరారు. శుక్రవారం,అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఏలేటి రామయ్యపల్లి గ్రామపంచాయతీలో గ్రామసభ ఏర్పాటు చేశారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, గ్రామంలో ప్రతి ఇంట్లో చెట్లను నాటాలని సర్పంచ్ అశోక్ కోరారు. పల్లె ప్రకృతి వనంలో గ్రామపంచాయతీ పాలకవర్గం తో కలిసి చెట్లు నాటారు. అనంతరం చెత్తాచెదారం తొలగించారు. పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంద ని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యులు మర్రి రమేష్, కసిరెడ్డి ఉమా, కొత్తూరీ మైపాల్, మహిళా సంఘాల అధ్యక్షురాలు ఏలేటి కవిత , గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**మంగపేట జూన్ 05 (ప్రజాజ్యోతి):** మండలంలోని అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన కోరేం అరుణ్(23) రోడ్డు ప్రమాదంలో వాహనం అదుపు తప్పి మృతి చెందాడు. మంగపేట ఎస్ఐ టీవిఆర్ సూరి తెలిపిన వివరాల ప్రకారం మంగపేట మండలం అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన కోరేం అరుణ్ వృత్తి రీత్యా కత్తిగూడెం ఇసుక క్వారీలో పనిచేస్తూ గురువారం రాత్రి ఇంటికి వస్తున్నక్రమంలో వాడగూడెం మూలమలుపు వద్ద వేగాన్ని నియంత్రించలేక పోవడం వల్ల వాహనం అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లడంతో తల మోటార్ సైకిల్ హ్యాండిల్ కు బలంగా గుద్దుకుని తలకు బలమైన గాయం అవ్వడంతో అధిక రక్తస్రావం జరిగి మరణించాడు. రాత్రి జరిగిన సంఘటన కావడంతో ఎవరు గమనించక పోవడం వల్ల శుక్రవారం ఉదయం చూసిన వారు మంగపేట పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతుడి తండ్రి కోరేం నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి: ప్రయాణం చేసేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, అధిక వేగంతో వాహనాలు నడుపరాదని, ప్రాణం అన్నింటికన్నా విలువైంది కాబట్టి ప్రజలందరూ రోడ్డు భద్రత ప్రమానాలు తప్పని సరిగా పాటించగలరని మంగపేట మండల ప్రజలకు పోలీస్ శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు.

# నూతన ?ఎంపీఓ జగదీష్‌కు ఘన సన్మానం

**చెన్నారావుపేట జూన్ 05 (ప్రజా జ్యోతి)** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) తండా జగదీష్‌ను పాపయ్యపేట సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డ్ సభ్యులు మరాఠి కట్టయ్య, వీరస్వామి, అలవాల సరిత, బండి రమేష్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మొర్రి కట్టయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి కత్తెరపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

?ఉప్పరపల్లిలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు, అధికారులు



**చెన్నారావుపేట జూన్ 05 (ప్రజా జ్యోతి)** ?పర్యావరణాన్ని కాపాడుకుంటూ, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని నేలను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రములోని ఉప్పరపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్‌వాడీ కేంద్రాల ప్రాంగణాల్లో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను ప్రేమతో సంరక్షించి, పెద్ద వృక్షాలుగా మార్చాలని, పచ్చని తెలంగాణ, పచ్చని భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.?ఈ కార్యక్రమంలో నెక్కొండ రైల్వే బోర్డు మెంబర్ సంగం శంకర్, పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈదునూరి విజయ్ కుమార్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఆశా వర్కర్లు, గ్రామ ప్రముఖులు నవీన, రాజు, మేఘన, మెరుగు కుమార్ స్వామి, గుల్లపల్లి వెంకన్న, మడ్డి మల్లేశం, నవీన్, పవన్, నీలమ్మ, రజిత, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పర్యవారణాన్ని రక్షించ డానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి రక్షించాలి



**పాలకుర్తి జూన్ 05/ ప్రజా జ్యోతి** /ప్రపంచ పర్యావ రణ దినోత్సవాన్ని పుర స్కరించుకుని శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాటి మీది హనుమాన్ దేవాల య ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మారం రవికుమార్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూలి పర్యావరణాన్ని రక్షిం చేందుకు బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని తెలి పారు.గత 12 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ప్రపంచ దేశా ల్లో భారతదేశ కీర్తిని పెంపొందించారని అన్నా రు. ప్రధాని మోడీ సంక్షేమ పాలన, పర్యావరణ అనుకూల విధానాలకు మద్దతుగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవ రాజు,సీనియర్ నాయకు లు దేవసాని కృపాకర్, వేమూనూరి శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరులతో సుస్థిర వ్యవసాయం చేపట్టాలి



**భీమదేవరపల్లి జూన్ 05 ప్రజా జ్యోతి** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలం లోని రత్నగిరి గ్రామంలో నవ క్రాంతి ఎఫ్‌పీసీఎల్, బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఐ అసిస్టెంట్ పియు మేనేజర్ మల్లేష్ మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారవంతత దెబ్బతింటుందని, వరికొయ్యలను భూమిలో కలిపి సేంద్రియ ఎరువులుగా వినియోగించాలని సూచించారు. నవధాన్య పచ్చి ఎరువులు, పశువుల ఎరువు, చెరువు మట్టి వంటి సహజ వనరుల వినియోగంతో నేల ఆరోగ్యం మెరుగుపడి పర్యావరణ పరిరక్షణతో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వంగ తిరుమల సురేష్, రైతులు, మహిళలు పాల్గొని పర్యావరణ హిత వ్యవసాయంపై అవగాహన పొందారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

## మిషన్ లైఫ్'లో మహిళల ఆదర్శం

**నల్లబెల్లి, జూన్ 5 (ప్రజాజ్యోతి ):** పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తు లభిస్తుందని నల్లబెల్లి మండల ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, స్వచ్ఛ గ్రామం సురక్షిత నీరు, గాలి' మిషన్ లైఫ్' కార్యక్రమంలో భాగంగా కొండాయిల్ పల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎరుకల స్వప్న అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎరుకల స్వప్న మాట్లాడుతూ. గ్రామంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని, గాలి, నేల, నీరు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు. ముఖ్యంగా ఇళ్ల వద్దే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించడం ద్వారా గ్రామాన్ని



స్వచ్ఛంగా మార్చుకోవచ్చని ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. గత సమావేశంలో తీసుకున్న తీర్మానానికి కట్టుబడి, గ్రామంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కొండాయిల్ పల్లి మహిళలు, పాలకవర్గ సభ్యులు ఒక అడుగు ముందుకు వేశారు. ప్రతి మహిళ తన సొంత నిధులతో బట్ట సంచులను కొనుగోలు చేసి, గ్రామ పంచాయతీ సమక్షంలో పంపిణీ చేసుకున్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బట్ట సంచులను వాడుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.

కొండాయిపల్లిని స్ఫూర్తిగా తీసుకోవాలి ఎంపీడీవో శ్రీనివాసరావు మహిళలు సొంత ఖర్చులతో బట్ట సంచులు కొనుగోలు చేసి పంపిణీ చేయడం అభినందనీయమని ఎంపీడీవో శ్రీనివాసరావు కొనియాడారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు కొండాయిల్ పల్లిని స్ఫూర్తిగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చొరవ చూపిన పంచాయతీ కార్యదర్శి రజిత, సర్పంచ్ స్వప్న పాలక వర్గాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రజిత, శ్రీలక్ష్మి, వీఓ సభ్యులు, మహిళలు, వీఓఏ ఆశా కార్యకర్తలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ధాన్యా న్ని కొనుగోలు చేయాలి

## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**పాలకుర్తి జూన్ 05/ ప్రజా జ్యోతి /** రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కిషోర్ ఝా ను ప్రజా ప్రతినిధులు, కాంగ్రె స్ పార్టీ నాయకులతో శుక్రవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మర్యా దపూర్వకంగా కలిసి రైతుల సమస్యల పరి ష్కారమే ఏకైక లక్ష్యమని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లా డుతూ రైతులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పా టును పూర్తి చేయాలని, రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పార దర్శకంగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభు త్వం చేపడుతున్న కార్యక్రమాలను వేగ వంతం చేస్తున్నట్లు తెలిపారు. దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పేద కుటుంబాలకు త్వరగా ఇళ్లను అందజేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణానికి సంబంధిం చిన స్థల సేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక



పంపాలన్నారు. దేవరు ప్పుల మండలంలో గోదాం నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ పనులను పూర్తి చేసి ప్రభుత్వానికి త్వరలోనే నివేదిక పంపించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మానవాళి మనుగడకు చెట్లే ఆధారం

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

## సింగరేణి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 05** మానవాళి మనుగడకు చెట్లే ఆధారమని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం




సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కేటీకే-8 ఇంక్లైన్ రెస్క్యూ స్టేషన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమాలకు ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అమలు చేయాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించడం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా కేటీకే-8 ఇంక్ లైన్ ప్రాంతంలో జనరల్ మేనేజర్ స్వయంగా వెయ్యి మొక్కలను నాటడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జీఎం (క్వాలిటీ) ఆర్‌జీ రీజియన్ మజుందార్, కేటీకే ఓసీ-3 ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, ఏజీఎం (ఐఈడీ) జ్యోతి, ఏజీఎం సివిల్ రవికుమార్, ఏరియా రక్షణాధికారి మాటూరి రవీందర్, డీజీఎం క్వాలిటీ కృష్ణ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి శైలేంద్ర కుమార్, ఏరియా పర్యావరణ అధికారి పోషమల్లు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఇతర ఉన్నత అధికారులు, జీఎం ఆఫీస్ సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆయా ఇన్స్ట్రక్టర్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

## మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ

**ఎల్కతుర్తి జూన్ 05 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని బీసీ కాలనీ ఎల్కతుర్తి మరియు దండేపల్లి ప్రభుత్వ ప్రాథమి కొన్నత పాఠశాలలో (బోధకులు) ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా ( వాలంటీర్ల) నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ తెలిపారు. జూన్ 8/2026 నుంచి నిర్వహించనున్న ప్రత్యేక తరగతుల కోసం ఈ నియామకాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇంటర్మీడియట్ డి. హెడ్. బి. హెడ్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధన సహకారం అందించే బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుందని వివరించారు. ఎంపికైన వారికి నెలకు గౌరవ వేతనంగా రూ. 8000 వరకు పారితోషికం అందజేయనున్నట్లు తెలిపారు. ఆయా అభ్యర్థులకు ఏడవ



తరగతి అర్హతల ఆధారంగా రూ. 6000 పారితోషికం చెల్లించే అవకాశం ఉందన్నారు. ఈ ఎంపికలో మహిళలు మాత్రమే అర్హులని ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువ పత్రాలు ఇతర అవసరమైన పత్రాలతో మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8985167927 మరియు 9440051218 నంబర్ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ కోరారు.

# బాధ్యతగా మొక్కలు నాటాలి

కాలుష్య రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలి
కేటీపీపీ సీఈ శ్రీ ప్రకాష్

**ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం** గణపురం ప్రజాజ్యోతి జూన్ 05 బాధ్యతగా మొక్కలు నాటాలని కాలుష్య రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని కేటీపీపీ సీఈ శ్రీ ప్రకాష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ) ఆవరణలో శుక్రవారం మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమంలో కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ శ్రీ శ్రీప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. కేటీపీపీ పరిసరాలను మరింత హరితమయంగా మార్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేటీపీపీకి చెందిన అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.



# మైలారం అభివృద్ధిపై ప్రభుత్వం మాటలు వాస్తవ దూరం

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండె రవి

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 05** మండలంలోని మైలారంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామ అభివృద్ధి విషయమై మాట్లాడాలని అన్ని విషయాలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండె రవి అన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతూ మైలారంలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల పాలన సభలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని అన్నారు మైలారాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పడం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. మైలారం గుట్టకు చెందిన సుమారు 200 ఎకరాల రెవెన్యూ భూమి కనుమరుగవుతోందని, భవిష్యత్ తరాలకు ఇది నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభించామని చెప్పినా, కేవలం పనులు మాత్రమే ప్రారంభమయ్యాయని తెలిపారు. పల్లె ప్రకృతి వనం కూడా నిర్లక్ష్యంతో దెబ్బతిన్నదని అన్నారు. పారిశ్రామిక పార్కు ఏర్పాటు, గోదాముల నిర్మాణం వంటి అంశాలపై స్పష్టత లేదని, వాటి ప్రభావంపై ప్రభుత్వం ఆలోచించలేదని విమర్శించారు. గణపురం చెరువుకు నీటి సరఫరా విషయంలో కూడా పురోగతి లేదని పేర్కొన్నారు. మైలారం గ్రామానికి అవసరమైన ఇంటి స్థలాలు, గుడి భూములు, కమ్యూనిటీ హాల్, రైతులకు సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఆయన ఆరోపించారు. ఈ సభ ద్వారా గ్రామ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగదని పేర్కొన్నారు.



# ప్రతిభ కనబరిచిన పద్మశాలి విద్యార్థులకు ఘన సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 05** మండలంలోని చెల్పూర్ శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు పదో తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై అధిక మార్కులు సాధించిన మోత్కూరి రామ్ చరణ్ తేజ (557 మార్కులు), వావిలాల అభిలాష్ (554 మార్కులు), రెబ్బ నిత్యశ్రీ (552 మార్కులు), కోమాకుల రాజశ్రీ (500 మార్కులు)లను అభినందించి చేనేత వస్త్రాలతో సత్కరించారు. అదేవిధంగా, ఎంజీఎం స్కూల్‌లో 8వ తరగతి చదువుతూ నాట్య ప్రదర్శనలతో ప్రతిభ చాటుతున్న సామల అర్పితను ప్రత్యేకంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దుంప నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం నాయకుడు భీమనాదుని సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదులు, ప్రభుత్వ ఉద్యోగులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని సూచించారు. పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి తోడ్పడుతూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నరసయ్యతో పాటు కమిటీ సభ్యులు, సంఘం సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# నేడు ఐదు గ్రామాలలో గ్రామసభలు

**ఖానాపురం/జూన్:5(ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలంలో నేడు ఐదు గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అద్వైత తెలిపారు. ఖానాపురం, రంగాపురం, కొత్తూరు, మనుబోతుల గడ్డ, కోడ్తి మాట్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.



# మిత్రునికి ఆర్థిక సాయం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 5,** మండల కేంద్రానికి చెందిన ఎం డి అక్బర్ కు పదవ తరగతి స్నేహితులు 14 వేల రూపాయలను ఆర్థిక సాయం గా అందించారు. ఇటీవల వారి తల్లి ఎండి రజియా అనారోగ్య కారణంగా మృతి చెందగా దశదిన కార్యక్రమానికి హాజరై మనోధైర్యాన్ని నింపి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మైదం శ్రీకాంత్ గుండా సురేష్ ముడతనపల్లి రాజు శ్రీపతి రమణ ఇనుగాల సాయికిరణ్ బంజర్ల ధనుష్ దుగ్యాల సందీప్ జెట్టి వెంకటేష్ చిలుముల కృష్ణ ఎండి ఫారుక్ పుల్యాల నగేష్ సరిగోమ్ముల మహేష్ కండే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోళ్లను, రవాణాను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 05 ( ప్రజాజ్యోతి) :** ధాన్యం కొనుగోళ్లను, రవాణాను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో 35 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి మిల్లు, కేంద్రం వారీగా కొనుగోలు వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, అలాగే మిల్లుల వద్ద ఎంత అన్లోడింగ్ పెండింగ్ ఉంది, కొనుగోలు కేంద్రాల వద్ద లోడింగ్ ప్రక్రియ, ఎన్ని లారీలు వచ్చాయి, ఎక్కడైనా ధాన్యం తడిసిందా, ఇంటర్మీడియట్ గోదాంల వివరాలు, కేంద్రాల వారీగా ఉన్న ధాన్యం నిల్వలు, అలాగే ఏ కేంద్రానికి ఇంకా ఎన్ని వాహనాలు అవసరమని ప్రతి అంశంపై నిశితంగా సమీక్షించారు. జిల్లాలో కురిసిన అకాల వర్షం నేపథ్యంలో తడిచిన ధాన్యం బస్తా వివరాలను తెలుసుకొని, క్షేత్రస్థాయిలో పరిశీలించి, తడిచిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోళ్లు పూర్తి అయిన కేంద్రాల నుంచి వాహనాలను ధాన్యం ఎక్కువగా ఉన్న కొనుగోలు కేంద్రాలకు త్వరత్వరగా వాహనాలను పంపించాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ కొనుగోలు అయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మిల్లుల వద్ద త్వరగా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు. ధాన్యం ఎక్కువగా ఉన్న ఆయా కొనుగోలు కేంద్రాలకు అదనపు లారీలను కేటాయించి, త్వరితగతిన లోడింగ్ చేయాలని, టార్పాలిన్ లు సరిపడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో భాస్కర్, డీసీఓ కరుణ, డీపీఓ వెంకట్ రెడ్డి, అదనపు డీఆర్డీవో నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శిల్ప, వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఏకపక్ష నిర్ణయాలు..

## అమలు కాని తీర్మానాలు..
## ఎల్కతుర్తి జీపీలో వార్డు సభ్యుల గుస్సా
## వార్డుల్లో అత్యవసర పనులను ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఎంపీవోకు ఫిర్యాదు..




**ఎల్కతుర్తి జూన్ 05 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఈ కారణంగా వార్డుల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఎనిమిది మంది వార్డు సభ్యులు ఆగ్రహించారు. ఈ మేరకు మండల పంచాయతీ అధికారి రవిబాబు (ఎంపీవో)ను శుక్రవారం కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాల్లో తమను విస్మరిస్తున్నారని, అభివృద్ధి పనులు, నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలు తెలియజేయడం లేదని ఆరోపించారు. పంచాయతీ చట్టం ప్రకారం సభ్యులకు అందాల్సిన సమాచారం అందించడం లేదని, సమావేశాల నిర్వహణలోనూ నిబంధనలు పాటించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తూ, అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున వార్డుల వారీగా నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ఇప్పటికే ఆయా వార్డుల ప్రజలు సమస్యల విషయంలో వార్డు సభ్యులపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరం ఉన్న పనులపై తీర్మానం చేసి, అవసరం లేని పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. గ్రామపంచాయతీలో నెలకొన్న పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీవోను కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఇందులో వార్డు సభ్యులు నాంపల్లి మమత, మాటూరి వసంత, శోభారాణి, అంబాల ప్రత్యూష, జన్నారపు వెంకటేష్, కొత్తకొండ అజయ్, వేముల నవీన్, శనిగరపు సాహు పాల్గొన్నారు

# బడిబాటతో విద్యార్థుల నమోదు పెంపునకు ఉపాధ్యాయుల కృషి



**ఎల్కతుర్తి జూన్ 05 (ప్రజా జ్యోతి)** 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో ఎల్కతుర్తి మండలంలోని ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని బావుపేట, తిమ్మాపూర్, ఎల్కతుర్తి, దామెర, దండేపల్లి, కేశవాపూర్ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల నమోదు కోసం ప్రత్యేక ప్రచారం చేపడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. మనోహర్ నాయక్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా బోధనతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ, సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, విశాలమైన ఆటస్థలాలు, ఆధునిక వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్నాయని చెప్పారు. మేధావులు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తమ పిల్లలను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శ్రీధర్, సుధాకర్, జ్యోతి, ముకుంద్ రెడ్డి, సీఆర్పీ మర్రి రవికుమార్ తదితరులు పాల్గొని బడిబాట ప్రచారాన్ని విజయవంతం చేస్తున్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

# దేశ రక్షణలో నిజమైన హీరోలు మిరే...

## అగ్నివీర్ లారా "హట్సాప్"
## జి జే సి,ప్రిన్సిపాల్, బండి శ్రీనివాస్.
## ఎన్ ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ మర్శకట్ల అనిల్ కుమార్.



**నెల్లికుదురు. జూన్ 05,(ప్రజా జ్యోతి):** దేశరక్షణలో నిజమైన హీరోలు మిరేనని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ మర్శకట్ల అనిల్ కుమార్ లు సంయు క్తంగా కొనియాడారు. శుక్ర వారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యా ర్థులు ఆశోద ప్రశాంత్, గుండెపాక గణేష్ లు భారత సైన్యంలో ప్రతిష్టాత్మకమైన అగ్నివీర్ నియామకాలకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూఎన్.స్.స్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపికైన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్.స్.స్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల,నిరంతర శ్రమతో ఈ విజయాన్ని సాధించా రని. గ్రామీణ ప్రాంత విద్యా ర్థులు కూడా ఉన్నత లక్ష్యాలను సాధించగలరని వారు నిరూపించారన్నారు. దేశ సేవకు అంకితమయ్యే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలుసాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థుల ను అభినందిస్తూ,వారి విజయాలు ఇతర విద్యా ర్థులకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కళాశాల అధ్యా పకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సుధాకర్, మహేందర్, బాబు, సతీష్, యాకన్న, సుభాష్ అధ్యాపకేతర బృందం శ్రావణ్, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో నాన్-టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి జూన్ 05 ( ప్రజాజ్యోతి) :** జిల్లాలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యా సంవత్సరం 2026--27 కొరకు ఖాళీగా ఉన్న నాన్-టీచింగ్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, విద్యాశాఖాధికారి సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు, అర్హతలు, గౌరవ వేతన వివరాలు అకౌంటెంట్ -- 01 పోస్టు, అకౌంటెంట్ పోస్టుకు కామర్స్‌లో డిగ్రీ ఉత్తీర్ణత కలిగి ఉండాలి. ట్యాలీ సాఫ్ట్‌వేర్ వినియోగంలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని నెలవారీ వేతనం రూ.14,300/-, అసిస్టెంట్ కుక్ 01 పోస్టు -- కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి. వంట నైపుణ్యాలను నిర్ధారించుటకు డెమోన్స్ట్రేషన్ నిర్వహించబడును. నెలవారీ వేతనం రూ.9,750/- ప్యూన్ / అటెండర్ -- 01 పోస్టు, 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి. కార్యాలయ విధానాలపై అవగాహన కలిగి ఉండాలి – నెలవారీ వేతనం రూ.9,750/- అభ్యర్థుల ఎంపిక విద్యార్హతలు, అనుభవం, అవసరమైతే నిర్వహించే ఇంటర్వ్యూ, డెమోన్స్ట్రేషన్ ఆధారంగా చేయబడును. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, వయసు, అనుభవ ధృవపత్రాలు, ఇతర సంబంధిత పత్రాల జిరాక్స్ ప్రతులతో కూడిన దరఖాస్తులను ఈ నెల 09 సాయంత్రం 5.00 గంటల లోపు అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్, హైదరాబాద్ రోడ్, కళ్లెం కమాన్ ఎదురుగా, సాయి నగర్, జనగామ నందు సమర్పించవలెనని తెలిపారు. వివరాల కు స్పెషల్ ఆఫీసర్ 9849628441 ను సంప్రదించాలని తెలిపారు.

## తాగు నీటి ఎద్దడి నివారణ మా లక్ష్యం, పర్యావరణాన్ని కాపాడుకుందాం

సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**కొడకండ్ల జూన్ 05 (ప్రజాజ్యోతి)** గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణే లక్ష్యంగా పని చేస్తున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బొంబాయి బజార్, రజక కాలనీ, ఎర్రగడ్డ లో నీటి సరఫరా సమస్య ఉండగా వాటిని నివారించేందుకు బోర్ డ్రిల్ లను వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాటర్ సమస్యలను గుర్తించి అవసరమైన చోట పైప్ లైన్ పనులు , బోర్ లు , గెట్ వాల్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.



అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభ సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో పర్యావరణం ను కాపాడుకోవడం కోసం మొక్కల పెంపకం ను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ,భూమి లో రసాయనాలను తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎం.డి షన్నా, వార్డు సభ్యులు స్వప్న వెంకన్న, ఆది అండాలు వెంకన్న, కోట రాజు, తాళ్ళపల్లి యాకయ్య, మార్గం వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## బైక్ అదుపుతప్పి మైనర్ బాలుడు మృతి



**కన్నాయిగూడెం, జూన్ 05(ప్రజా జ్యోతి )** వేసవి సెలవుల్లో అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో సరదాగా ఎంజాయ్ చేద్దామని వచ్చిన బాలుడు( 14)ద్విచక్ర వాహన అదుపుతప్పి మృతి చెందిన సంఘటన తుపాకులగూడెం మూల మలుపు వద్ద శుక్రవారం రోజున జరిగింది. స్థానిక ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన హర్ష వర్ధన్ (14) తన అమ్మమ్మ వాళ్ళ ఊరు అయినటువంటి తుపాకులగూడెం రావడం జరిగింది. ద్విచక్ర వాహనం నేర్చుకునే ప్రయత్నంలో వాహనం అదుపుతప్పి చెట్టును బలంగా ఢీ కొనడంతో మృతి చెందటం జరిగిందని తెలిపారు.. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం నిమిత్తం ఏటూరునాగారం ప్రభుత్వ దవాఖానకి మృత దేహాన్ని తరలించినట్టు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న 'వేం'



**కేసముద్రం, జూన్ 05(ప్రజాజ్యోతి):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురంలో వేంచేసిన శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామిని శుక్రవారం రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రజలందరికీ శ్రీవారి దీవెనలు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. జులై మాసంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ బాధ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి, ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం మురళి, బచ్చు పరమేశ్వర్, కొయ్యగూరి యాకుబ్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఓలం రాజు , చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఓలం కృష్ణుడు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, నీలం దుర్గేష్, గుగులోత్ దస్రు నాయక్ , బానోత్ చిన వెంకన్న, తరాల వీరేష్, చిలువేరు సమ్మి గౌడ్, చీకటి వెంకటరాం నరసయ్య, బాణాల నాగరాజు, గుప్త వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవు

## ఏవో బానోత్ వెంకన్న

**కేసముద్రం, జూన్ 05(ప్రజాజ్యోతి):** నకిలీ విత్తనాలు విక్రిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న అన్నారు.మహబూబాబాద్ కలెక్టర్ ,జిల్లాఎస్పీ, జిల్లావ్యవసాయఅధికారి మహబూబాబాద్,సహాయ వ్యవసాయ సంచారకులు మహబూబాబాద్ ఆదేశాల మేరకు శుక్రవారం కేసముద్రం రైతు వేదిక యందు వ్యవసాయశాఖ పోలీసు శాఖ, రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలోని డీలర్లకు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీద వానాకాలం 2026- 27 సీజన్లను డీలర్లకు సమాయత్తం చేయడానికి రైతు వేదిక కేసముద్రం యందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకన్న ,కేసముద్రం తహసిల్దార్ వివేక్ మరియు ఎస్సై నరేష్ మాట్లాడుతూ..ఈ వానకాలం2026-27 సీజన్ డీలర్లు పాటించవలసిన నియమ నిబంధనల గురించి విత్తన డీలర్లకు విత్తనాల, ఎరువుల పంపిణీ పై అవగాహన కల్పించారు. ప్రతి విత్తన డీలరు ప్రభుత్వంచే అనుమతి పొందిన కంపెనీ విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని, ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ఇన్ వాయిస్ స్టాక్ రిజిస్టర్లు స్టాక్ బోర్డులు ప్రాపర్



గా మెయింటైన్ చేయాలని సూచించారు.ఎవరైనా డీలర్లు నియమ నిబంధనలను అతిక్రమించినట్లయితే విత్తన చట్టం 1966 ప్రకారం, నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

రైతు సోదరులు విత్తన లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనానికి సంబంధించిన రసీదులను తప్పకుండా తీసుకొని పంటకాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపరుచుకోవాలని తెలిపారు.గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తూ లూజు పత్తి గాని లేబుళ్లు లేని పత్తి విత్తనాలను గాని, నిషేధిత గ్లేఫా సెట్ బిజీ త్రీ పత్తి విత్తనాలు గాని అమ్మినట్లయితే వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ వారికి తెలియజేయాలని వారు కోరారు.. గ్రామాలలో అపరిచిత వ్యక్తుల వద్ద విత్తనాలను కొని



మోసపోవద్దని వారు సూచించారు.ఎల్నినో ప్రభావంవలన ఈ వర్షాకాలం సీజన్లో వర్షపాతం లో హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉన్నందున రైతు సోదరులు తొందరపడి పొడి దుక్కిలో పత్తి విత్తనాలు వేయవద్దని కోరారు.పొడి దుక్కిలో విత్తనాలు వేయడం వలన, విత్తనానికి సంబంధించి జన్యు స్వచ్ఛత లోపించి, మొలక శాతం తగ్గి దిగుబడును తగ్గే అవకాశం ఉన్నందున రైతు సోదరులు తొందరపడి పొడి దుక్కిలో విత్తనాలు వేయవద్దని కోరారు.60 మిల్లీమీటర్ల వర్షపాతం రెండుసార్లు నమోదు అయిన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలను వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ కేసముద్రం జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ కన్వీనర్ ఓలం రమేష్,మండలంలోని విత్తనఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ.

**బయ్యారం,,జూన్ 5. ప్రజా జ్యోతి** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బయ్యారం సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధించడం,దానికి అనుబంధంగా మాజీ ఎంపీపీ కిషన్ నాయక్ సొంత ఖర్చులతో పర్యావరణహిత బ్యాగ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో



గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో మేడం దీపిక,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ విజయ్ కుమార్,పోలీస్ శాఖ తరపున ఎస్సై ప్రశాంత్ బాబు,ఐసిడిఎస్ సూపర్వైజర్,రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి జిపిఓలు,పంచాయతీ కార్యదర్శి కే.రాంబాబు,ఉప సర్పంచ్ ఉమా,వార్డు సభ్యులు, వివిధ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు,గ్రామ పుర ప్రముఖులు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పోలీసుల తనిఖీలు.

-ఎస్సై ప్రశాంత్ బాబు.

బయ్యారం,





**,జూన్ 5. ప్రజా జ్యోతి మహబూబాబాద్** జిల్లాను గంజారహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు బయ్యారం మండలంలో పాన్ షాపులు నిర్మానుష ప్రాంతాలలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై ప్రశాంత్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని బయ్యారం సెంటర్ గాంధీ సెంటర్ ప్రధాన రహదారుల వెంట పాన్ షాపులు,బెల్ట్ షాపులలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించే నిర్మానుస్య ప్రాంతాలు అయిన గాజుల బోడు,టేకుల బోడు తదితర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంజా రవాణా చేసిన సేవించిన కఠిన చర్యలు తీసుకొని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గాంజా వల్ల యువత మత్తుకు బానిస అవుతున్నారని వారిని సక్రమ మార్గంలో ఉంచేందుకు తల్లిదండ్రులు అందరు వారి పిల్లల పట్ల ప్రత్యేక నిఘా ఉంచాలని కోరారు. గాంజా రవాణా సేవించేవారు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచి గంజా తాగే వారిని శిక్షిస్తామని తెలిపారు. నిర్మానుష ప్రాంతాలలో గాంజా సేవిస్తున్నట్లు అనుమానం వస్తే 8712656999 ఫోన్ కు కాల్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాపారావు,కోటేశ్వరరావు,శ్రీను,రమేష్, సుబ్రహ్మణ్యం,పాషా,తదితరులు పాల్గొన్నారు.

## విత్తన టాస్క్ ఫోర్స్ అవగాహన సమావేశం.





**బయ్యారం,,జూన్ 5. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల విత్తన టాస్క్ ఫోర్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గార్ల బయ్యారం సీఐ రవీందర్,తహసీల్దార్ నాగరాజు,మండల వ్యవసాయ అధికారి కే.రాజు మండలంలోని విత్తనాలు,ఎరువులు, పురుగుమందుల విక్రయదారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో నాణ్యమైన విత్తనాల విక్రయం,విత్తన చట్టాల అమలు,రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాల అందుబాటు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం బయ్యారం మండలంలో వరి,మొక్కజొన్న ధాన్య సేకరణ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడంలో అందించిన సహకారం,సమన్వయం మద్దతుకు గుర్తింపుగా బయ్యారం సీఐ,తహసీల్దార్లను వ్యవసాయ శాఖ వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి,ఇతర యజమానులు సతీష్,శేషగిరిరావు, శివ,విష్ణు,బాషా ,క్రాంతి, కలింగరెడ్డి, మీరా,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి.

-ఎఫ్ఆర్ఓ రవి కిరణ్.



**బయ్యారం,ప్రభాతవార్త,జూన్ 5**. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు రైతు వేదిక ప్రాంగణంలో మండల తాహశీల్దార్ నాగరాజు,గార్ల- బయ్యారం సీఐ రవీందర్,అటవీ శాఖ అధికారులు వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు జీవులకు ప్రాణవాయువు లాంటిదని అన్నారు. విరివిగా మొక్కలను నాటి సంరక్షించాలని,అడవులను కాపాడాలని వారు తెలిపారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయం నుండి బయ్యారం బస్టాండ్ మీదుగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు అడవులను కాపాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటాలని బైకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ డిఆర్ఓ రమాదేవి,బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఘనంగా కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు

**కోల్ సిటీ, జూన్ 5:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బీఆర్ఎస్ యువజన నాయకుడు పల్లె రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని నగరంలోని పలు ఆశ్రమాల్లో వేడుకలను నిర్వహించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్యతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆశ్రమాల్లోని వృద్ధులకు, పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ కోలేటి దామోదర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ గా తన పదవితోపాటు పోలీస్ శాఖకు వన్నె తీసుకవచ్చాడని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో కోలేటి శ్రీను, పీటీ స్వామి, నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెలిశెట్టి నటరాజ్, వెంకటరమణ, సంపత్, మహేష్, నవీన్, అజయ్, నిఖిల్, ఫణి, నవీన్, రాంబాబు, యశ్వంత్ రెడ్డి, శ్రీరామ్, కార్తికేయ, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి : చాడ వెంకట్ రెడ్డి

**వేములవాడ :** తెలంగాణ రాష్ట్ర విభజన తీరును వక్రీకరిస్తూ మాట్లాడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ లో శుక్రవారం ప్రారంభించగా ఆయన హాజరై మాట్లాడారు. 12 సంవత్సరాల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర విభజనను మరోసారి వక్రీకరించి మాట్లాడడం సరికాదని అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల జాగిరే తెలంగాణ రాష్ట్రమని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. ఆవేశానికి కేరాఫ్ గా నిలిచిన పవన్ కళ్యాణ్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు లాంటి మేధావుల పై ఆంధ్రప్రదేశ్ లో కేసులు నమోదు చేయడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఎన్డీఏ కూటమి కూడా తెలంగాణలో అడుగుపెట్టేందుకు చూస్తుందని ఇందులో భాగంగానే పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు అర్థం చేసుకోవచ్చు అని కూడా అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ పాలనలో సామాజిక న్యాయం పూర్తిగా కొరబడిందని మండిపడ్డారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో ఎట్లా గెలవాలనే దానిపైన దృష్టి ఉంది కానీ రాజ్యాంగంలోని ప్రజలకు కావాల్సిన కూడు, గూడు, నీడ, విద్య, వైద్యం విధానంలో ప్రభుత్వం పనిచేయడం లేదని విమర్శించారు. దేశంలోని సంపద నలుగురు దగ్గరే మూలుగుతోందని ఆరోపించారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపెల్లి జిల్లాల సిపిఐ జిల్లా కార్యదర్శిలు సుదర్శన్, శ్రీనివాస్, సదానందం, విశ్వనాథం, రాష్ట్ర నాయకులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, శంకర్, నాయకులు వేణు, రాములు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడుదాం

**ఓదెల :** ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల జూనియర్ సివిల్ కోర్టులో శుక్రవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా న్యాయమూర్తిని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి లభించిన విలువైన సంపద పర్యావరణం అని, దానిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని, సహజ వనరుల సంపదను భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ గౌడ్, అడ్వకేట్లు సత్యనారాయణ, అంబాల రాజు, సూపరిండెంట్ ఆసరి శ్రీనివాస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సర్వే కోసం రూ.25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్

**కరీంనగర్ :** భూమి కొలతల కోసం లంచం తీసుకున్న మండల సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విడతల వారిగా బాధితుడు నుంచి రూ. 25 వేలు తీసుకున్న మండల సర్వేయర్ ఎక్కలదేవి కుమార స్వామితో పాటు, మరో ఇద్దరు ప్రైవేట్ సర్వేయర్లు తీగల రాజేశ్, వంగ విహిత్ రెడ్డిని పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం అమ్మన్‌గుర్తి గ్రామానికి చెందిన బాధితుడు తన భూమికి సంబంధించిన సర్వే చేయాలని సంప్రదించగా గత మే నెల నుంచి మూడు విడతలుగా మండల సర్వేయర్ లంచం తీసుకున్నాడు. ముగ్గురిపై కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వివరించారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి.కేసు నమోదు..

ఎస్సై చిర్ర రమేష్ బాబు



**నెల్లికుదురు,జూన్ 05,(ప్రజాజ్యోతి):** అనుమాన స్పదంగా మహిళ ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో చోటుచేసు కొన్నది. ఎస్సైచిర్ర రమేష్ తెల్పిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జెల్ల కృష్ణవేణి భర్త పరశు రాములు, (32) సంవత్స రాలు,వ్యవసాయం చేసుకొని జీవం సాగిస్తుం డగా జల్ల పరశురాములు కు 14 సంవత్సరాల క్రితం వివాహం చేయగా,వారికీ ఇద్దరు కుమారులు సంతా నం,కాగా భార్యాభర్తల మధ్య గత కొన్ని రోజుల సంవత్సరాలు నుండి గొడవ లు జరుగు తున్నాయ న్నారు.ఇందులో భాగంగానే శుక్రవారం ఉదయం 9:30 గంటలకు తన ఇంటి వద్ద ఉరివేసుకొని చనిపోయిన ట్లు,అట్టి విషయంపై తొర్రూ ర్ గ్రామానికి చెందిన మృతురాలి తల్లి పార్నంది ప్రమీల మృతురాలు మరణం పై అనుమానం ఉందని, మృతురాలు ఉరివేసుకొని చనిపోయిందో లేక మృతురాలు భర్త జల్ల పరశురాములు చంపి ఉరివేసినాడో అని అనుమానం ఉందని పిర్యాదు చేయడం జరి గిందన్నారు.అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన శ్రీపాల్ రెడ్డి



**మరిపెడ,జూన్5(ప్రజాజ్యోతి)** మరిపెడ మున్సిపల్ పరిధిలోని పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంధసిరి భిక్షపతి, చెన్నూరు మహేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో నకిలీ వైద్యుడి క్లినిక్ పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ దాడి

**హనుమకొండ** హనుమకొండ జిల్లా యేనుగులగడ్డ ఇంద్రానగర్‌లో నకిలీ వైద్యుడి క్లినిక్‌పై డీసీఏ అధికారుల దాడి.బత్తుల రాజు కుమార్ అనే వ్యక్తి సరైన అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తింపు.ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మందులను స్వాధీనం చేసుకున్న అధికారులు. మొత్తం 41 రకాల మందులు, అందులో 35 రకాల ఇన్‌స్టిట్యూషనల్ సప్లై మందులు గుర్తింపు.యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు,నొప్పి నివారణ మందులు,ఐవీ ఫ్లూయిడ్స్, బీపీ మందులు స్వాధీనం. స్వాధీనం చేసుకున్న మందుల విలువ సుమారు రూ.10,000.క్లినిక్‌లో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్ల వినియోగం ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని డీసీఏ హెచ్చరిక. మందుల నమూనాలను సేకరించి విశ్లేషణకు పంపిన అధికారులు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీఏ వెల్లడించింది.లైసెన్స్ లేని వ్యక్తులు, క్వాక్‌లకు మందులు సరఫరా చేసే డీలర్లపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967

# కాలం కలిసొచ్చేనా..?

### వారం రోజుల్లో వానకాలం ప్రారంభం
### రైతుభరోసాపై రైతుల ఆశలు గల్లంతు
### పంటల అమ్మకానికి పడిగాపులు



**ఆదిలాబాద్ :** వానకాలం సీజన్ మరో వారం రోజుల్లో ప్రారంభం కానుంది. రైతులు భూములు సిద్ధం చేసి విత్తనాలు నాటేందుకు ఎదురు చూస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో గతేడాది వానకాలం రైతులకు కలిసిరాకపోవడంతో ఈ ఏడాది ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలో ఏటా వానకాలంలో 5.40 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయి. నల్లరేగడి భూములు, అధిక వర్షపాతం కారణంగా పత్తిని ఎక్కువగా సాగు చేస్తారు. దా దాపు 4 లక్షల ఎకరాల్లో పండిస్తారు. సోయా, కంది, మక్క పంటలు వేస్తారు గతేడాది ఆగస్టు లో కురిసిన భారీ వర్షాల వల్ల చేతికొచ్చిన సో యా, పత్తి పంటలు నష్టపోవాల్సి వచ్చింది. పం ట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల సాయం అందిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్ర కటించినా పరిహారం అందలేదు. పత్తి దిగుబడు లు సగానికి పడిపోగా సోయా రంగుమారడంతో ప్రభుత్వం నాణ్యత పేరిట కొనుగోలు చేయకపోగా ప్రైవేటులో విక్రయించి నష్టపోయారు. పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) నిబంధనలు విధించడంతో మద్దతు ధరకు విక్రయించుకోలేని దుస్థితి నెలకొన్నది.

**పెట్టుబడి కోసం తిప్పలు**

ప్రభుత్వం యాసంగిలో రైతుభరోసాను కేవలం రెండెకరాలకు విడతలవారీగా పంపిణీ చేసింది. 40 రోజుల్లో నిధులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. గడువు ముగిసినా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదు. గతంలో రెండు పంటల రైతుభరోసాతోపాటు ఈ ఏడాది యాసంగి డబ్బులు పంపిణీ కాకపోవడంతో రైతులు వానకాలం రైతుభరోసాపై ఆశలు వదులుకున్నారు. యాసంగిలో శనగ కొనుగోళ్లను ప్రభుత్వం సగంలో నిలిపివేయగా.. జిల్లాలో జొన్నల విక్రయించడానికి మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. సీజన్ వచ్చినా తాము జొన్నలు అమ్ముడు పోక ఇంకా మార్కెట్‌లోనే ఉండాల్సి వస్తున్నదని రైతులు అంటున్నారు. రైతుభరోసా రాక, కొనుగోళ్లలో జాప్యం కారణంగా పెట్టుబడి కోసం తిప్పలు పడాల్సి వస్తున్నదని రైతులు అంటున్నారు. నల్లరేగడి భూములు అధికంగా ఉండడంతో రెండు, మూడు వర్షాలు పడి భూములు తడిసిన తర్వాత రైతులు పత్తి విత్తనాలు వేస్తారు. వర్షాలు ఆలస్యంగా కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రైతులు సాగుపై ఆందోళన చెందుతున్నారు. ఏటా మే చివరి వారంలో విత్తనాలు కొనుగోలు చేస్తారని, ప్రస్తుతం చేతిలో డబ్బులు లేకపోవడంతో జూన్ వచ్చినా విత్తనాలు సరిగా కొనుగోలు చేయడం లేదని వ్యాపారులు అంటున్నారు.

**ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు**

వ్యవసాయ రంగాన్ని ప్రభు త్వం ఏ మాత్రం పట్టిం చుకోవడం లేదు. రైతు భరోసా నామ్‌కే వాస్తేగా మారింది. యాసంగి రైతుభరోసా 40 రోజుల్లో పూర్తి చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించినా.. రెండెకరాలకు మాత్రమే ఇచ్చి మర్చి పోయారు. వానకాలం రైతు భరోసా ఊసేలే దు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. పంట లు నష్టపోయిన రైతులకు పరిహారం అందడం లేదు. గతంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చే స్తామని ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తున్నదని మం త్రులు ప్రకటించినా ప్రయోజనం లేదు. రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర లభిం చడం లేదు. మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో జొన్న పంటల ను అమ్మడానికి రైతులు రోజులుగా ఎదురుచూస్తు న్నారు. మక్క, జొన్న పంటను విక్రయించిన రైతు లు డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు పంటల సాగుపై ఆందోళన చెందుతున్నారు

# పోలవరం బ్యాక్వాటర్
# భద్రాద్రి జిల్లాకు ముప్పు



**భద్రాద్రి కొత్తగూడెం :** పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ముప్పు ఉంటుందని, అక్కడ ప్రజల్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని రాష్ట్ర బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందానికి(పీపీఏ) లేఖ రాశారు. రెండు రోజులుగా పీపీఏ బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ముంపు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని హరీశ్‌రావు కోరారు. ఆ లేఖను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో పీపీఏ బృందం సభ్యులకు స్థానిక భద్రాచలం, పినపాక నియోజకవర్గాల బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఇప్పటికే చాలా సంస్థలు సర్వేలు చేసి రెండు నియోజకవర్గాల్లో 36 గ్రామాలు ముంపునకు గురవుతాయని వెల్లడించాయని, ముంపు గ్రామాల బాధితులకు తక్షణమే పరిహారం అందజేయాలని, ఏటా వచ్చే వరదల వల్ల భద్రాచలం ప్రాంతంలోని ఆయా గ్రామాల ప్రజలు ఇప్పటికే నష్టపోతున్నారని, గోదావరి కరకట్టల ఎత్తు పెంచి ముంపు నుంచి ప్రజలను కాపాడాలని, తూతూమంత్రంగా సర్వే చేయకుండా సర్వే చేసిన రిపోర్టును ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. 2022లో బ్యాక్‌వాటర్ వల్ల నష్టపోయిన భద్రాచలం ముంపు బాధితులు దాదాపు లక్ష మందికి తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో తరచూ నీటమునిగిపోతున్న 2వేల కుటుంబాలకు పరిహారం ఇవ్వడంతోపాటు ప్రత్యేక వసతి కల్పించాలన్నారు. రెండు ప్రాంతాల్లో భూములు కోల్పోతున్న రైతులకు కూడా పరిహారం అందించాలన్నారు. ఇందుకోసం భద్రాచలంలో బ్యాక్‌వాటర్‌కు సంబంధించిన అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ఏటా వచ్చే వరదల బ్యాక్‌వాటర్ వల్లనే భద్రాచలం, బూర్గంపాడు, సారపాక, అశ్వాపురం, దుమ్ముగూడెం ప్రాంతాలు చాలా తొందరగా నీటమునిగి పోతున్నాయన్నారు. గతంలో కూడా ఇలాంటి సర్వేలు చేయడం వల్ల అప్పటి ఖమ్మంజిల్లాలో ఉన్న ఏడు మండలాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పటికీ వారికి పరిహారం రాక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. హరీశ్‌రావు రాసి పంపిన వినతిపత్రాన్ని కమిటీ సభ్యులకు అందజేసిన వారిలో భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, గోపిరెడ్డి రమణారెడ్డి, బిక్కసాని శ్రీను, సిరిపురం స్వప్న, మెండుగా లక్ష్మీనారాయణరెడ్డి, దారం కృష్ణారెడ్డి, పాటి అశోక్, భూక్యా కృష్ణ, సాంబ, వంశీ, జగదీశ్, సొసైటీ చైర్మన్లు, ఇతర నాయకులు ఉన్నారు

# పచ్చిరొట్ట ఎరువులతో బహుళ ప్రయోజనాలు
## ఏదులాపురం సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్



**ఖమ్మం :** పచ్చిరొట్ట ఎరువులతో సాగు రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని ఏదులాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సహకార సంఘం కార్యాలయం ఆవరణలో సాగు రైతులకు పచ్చి రొట్ట ఎరువుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమా నాగేష్, ఇతర పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. భూమిలో సారాన్ని పెంచేందుకు రసాయనక ఎరువుల వాడకం తగ్గించేందుకు పచ్చిరొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తద్వారా రైతులకు పెట్టుబడి భారం తగ్గి పంట దిగుబడులు పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి పచ్చి రొట్టె ఎరువులు కొనుగోలు చేసి భూములలో వేసుకోవాలని ఆయన సూచించారు. వేసవికాలం ముగిసిన తర్వాత పంట వ్యర్థాలను పంట పొలాల్లో కాల్చివేయొద్దని తద్వారా పర్యావరణం దెబ్బతినడంతో పాటు భూసారం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. సాగు రైతులకు తమ సొసైటీ ద్వారా పంట రుణాలు అందించడంతో పాటు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. భూమిలో తేమ శాతాన్ని గమనించి పత్తి ఇతర విత్తనాలను నాటుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కావ్య, పాలకవర్గ సభ్యులు మద్ది కళింగారెడ్డి, మట్టా శ్రీకాంత్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నూతన సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్ములు నాయక్ ..



**గూడూరు 5 జూన్ ప్రజా జ్యోతి** గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీకి చెందిన (ఆలకుంట్ల చిలకమ్మ ) గత నాలుగు రోజుల నుంచి ఎండలో పడుకోగా ఇంటి పక్కన వాళ్ళు ఎవరు చెప్పినా వినకుండా ఉండడంతో తన ఆరోగ్య పరిస్థితి విషమిచ్చుతుందని తెలుసుకునీ ఇంటి పక్కన వాళ్ళు గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్ములు నాయక్ ఈ విషయాన్ని తెలుసు కోగా హుటాహుటిన వారి ఇంటికి వెళ్లి ఎండలో బయట పడుకున్న లిఆలకుంట్ల చిలకమ్మా ని ఇంట్లోకి చేర్చి చీమలు పడుతున్న తన చర్మాన్ని శుద్ధి చేయించి ఇంట్లో పడుకోపెట్టగా ఆలకుంట్ల చిలకమ్మ కొన ఊపిరితో ఉండి చనిపోవడం జరిగింది ఆ విషయమై సర్పంచ్ సునీత సొంత కొడుకులకు ఫోన్ కాల్ చేసి తల్లి విషయమై వాళ్లకు వివరించారు సర్పంచ్ సునీత గారితో పాటు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. ఉప సర్పంచ్ చంటి స్వామి. టౌన్ కార్యదర్శి సూర శ్రీను. గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.....

## సర్కార్బడులోనే సకల సౌకర్యాలు..ఇంకా ఎందుకు ఆలస్యం...

ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ.
మండల విద్యాశాఖ అధికారి ఏ.రాందాస్.



**నెల్లికుదురు జూన్ 05 (ప్రజా జ్యోతి):** సర్కార్బ డులోనే సకల సౌకర్యా లుండగా మీ పిల్లలను బడికి పంపడానికి తల్లి దండ్రులు ఎందుకు ఆల స్యం చేస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు.ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు మధ్యాహ్న భోజనం లాంటి ఉచిత సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం వివిధ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్కార్బ డుల్లోని అనుభవద్యులైన ఉపాధ్యాయులు ఉంటారని నాణ్యమైన విద్య అందు తుందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు మధ్యాహ్న భోజ నం తదితర ఉచిత సౌక ర్యాలను ప్రభుత్వంఅంది స్తుందని వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ప్రభుత్వ బడుల సంరక్ష ణలో భాగస్వాములు కావా లనిపిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠ శాలల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు మండల ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ సిఆర్పి పెరు మాండ్ల యాకయ్య, సిఆర్పి లు ఆశోద భాస్కర్ రావు బొడ్డు వీరస్వామి, బైరు కవిత,జంపాల కవిత మెసెంజర్ రత్నపు యాక య్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణంలో పోయిన భూమి పత్రాలు... పోలీసులను ఆశ్రయించిన రైతు.



**డోర్నకల్,జూన్ 5 (ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లాలో ఒక రైతుకు చెందిన భూమి అసలు పత్రాలు (టైటిల్ డీడ్) మాయమైన ఘటన వెలుగులోకి వచ్చింది. డోర్నకల్ మండలం చాపలతండ గ్రామ పరిధిలోని ధారావత్ తండాకు చెందిన ధారావత్ సురేష్ (32) తన భూమికి సంబంధించిన అసలు డాక్యుమెంట్లు కనిపించకపోవడంతో డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. డోర్నకల్ సిఐ చంద్రమౌళి తెలిపిన వివరాల ప్రకారం, సురేష్ తన భూమి డాక్యుమెంట్ నంబర్ 8623/2021 (ఎస్.ఆర్.ఓ మహబూబాబాద్) గల అసలు పత్రాలను గోలాచర్ల నుంచి ధారావత్ తండాకు వెళ్తున్న సమయంలో కోల్పోయినట్లు పేర్కొన్నాడు. పత్రాలను వెతికినప్పటికీ అవి లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు గల్లంతైన డాక్యుమెంట్ల కోసం అన్వేషణ చేపట్టినా ఇప్పటివరకు ఆచూకీ లభించలేదని తెలిపారు. ఈ మేరకు డోర్నకల్ పోలీస్ స్టేషన్ నుండి ధృవీకరణ పత్రం జారీ చేశారు. ఈ ధృవీకరణ పత్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ ప్రయోజనాలకు ఉపయోగించరాదని పోలీసులు స్పష్టం చేశారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

కౌన్సిలర్ మెరుగు రాము



**మరిపెడ,జూన్5(ప్రజాజ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మరిపెడ పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ మెరుగు రాము మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. మొక్కలు పెంచడం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందని, రానున్న భవిష్యత్ తరాలకు పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ యాకుబ్ పాషా, స్థానికులు పానుగంటి వెంకన్న,సురేష్, మున్సిపాలిటీ సిబ్బంది,వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంట ప్రభాకర్ రెడ్డి దశదిన కర్మకు హాజరైన పలువురు నాయకులు



**కేసముద్రం,జూన్ 05(ప్రజాజ్యోతి):** కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్న ప్రభాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం కల్వల గ్రామంలో ఆయన దశ దిన కర్మ నిర్వహించారు. ఈనేపథ్యంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మంత్రి ధనసరి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ తో పాటు ప్రముఖులు హాజరై ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి,ఆర్టీసీ అథారిటీ సభ్యులు రావుల మురళీ, డీసీసీ సభ్యులు గూగులోత్ దస్రు నాయక్, నాయకులు బండారు వెంకన్న, కదిరే సురేందర్, నీలం దుర్గేశ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ భానోత్ చిన్న వెంకన్న, వోలం ఉపేందర్, వోలం రాజు , జిల్లా మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వోలం కృష్ణమూర్తి, వోలం మురళీ, పోలేపక నాగరాజు, బచ్చు పరమేశ్వర్, పోలేపల్లి వెంకటరెడ్డి, వళ్ళందాసు రవి, రడం శ్రీనివాస్, కోయగురి యాకూబ్ రెడ్డి, గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు